
# వార్త

గురువారం 11, ఆగష్టు 2022 16 పేజీలు


## వజ్రోత్సవ శోభ



వివరాలు 16 లో..

# క్షణ క్షణం.. భయం.. భయం..

## మరో రెండు రోజులు పొంచి ఉన్న ముప్పు





భయం గుప్పిట్లో భద్రాచలం డివిజన్

నేటి ఉదయానికి చివరి ప్రమాద హెచ్చరిక జారీ ..?

స్థంభించిన సరిహద్దులు

ఆగని వరద ఉధృతి

అధికారులతో అత్యవసరంగా సమావేశమైన జిల్లా కలెక్టర్

లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన కలెక్టర్

భద్రాచలం వద్ద గోదావరి ఉధృతిని పరిశీలించిన కలెక్టర్

ఎగువ ప్రాంతాల నుండి ఉప్పొంగుతున్న వరద

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం వద్ద గోదావరి నది రెండవ ప్రమాద హెచ్చరికను దాటి మూడవ ప్రమాద హెచ్చరికకు చేరువలో ప్రవహిస్తుంది. దీంతో బుధవారం రాత్రి 8 గంటలకు 50.7 అడుగులకు చేరుకుని 13,01,496 క్యూసెక్కుల నీటి ప్రవాహం దిగువకు ప్రవహిస్తుంది. గోదావరి ఉధృతంగా ప్రవహించడంతో భద్రాచలం నుండి డివిజన్‌లోని చర్ల, దుమ్ముగూడెం, బూర్గంపహాడ్ మండలాల జాతీయ రహదారులపై వరద నీరు చేరుకున్నది. దీంతో ఆర్టీసీ బస్సులను నిలిపి వేసింది. అదేవిధంగా వరద ప్రవాహ ప్రాంతాల నుండి రాకపోకలను నిలిపి వేస్తూ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

2 లో..

## దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచిపెడుతున్న మోడీ

దేశంలో ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్సే

పీసీసీ చీఫ్ మల్లు భట్టి విక్రమార్క



2లో...

పంచాయతీ పతాకాలపై సందేహాలు

తయారీలో నిబంధనలు పాటించారా?



2 లో..

# జెండాని గౌరవించాలిగా

అశ్వారావుపేట-ప్రభాతవార్త

బ్రిటిష్ నియంతను ధరిమికొట్టి..,స్వయం పాలనచేపట్టి 75 వసంతాలు నింపుకున్న వేళ భరత జాతికి ఇంతకుమించి పండుగ ఇంకేముటుంది. దేశమంతా సంబరాల్లో ఉబ్బితబ్బిబ్బవుతున్నది. ప్రతీ పౌరుడూ గర్వపడుతున్నాడు. ఇల్లిల్లూ దేశభక్తితో పునీతమవుతున్నది. ప్రభుత్వాలు తమవంతు బాధ్యతగా వేడుకలకు యంత్రాంగాన్ని సిద్ధం చేశాయి.

## ఫీల్డ్ అసిస్టెంట్ల పునరుద్ధరణ

2 లో..


కార్పోరేట్ స్కూళ్ళకు సింహ స్వప్నం,
బడ్జెట్ బడులకు ఆత్మీయ నేస్తం
శ్రీ సూరపనేని శేషు కుమార్ గారి
సంస్మరణ సభ

ది. 11-8-2022 గురువారం
ఉ॥ 10.00 గం॥లకు, నిర్మల హైస్కూల్,
బల్లేపల్లి, ఖమ్మం నందు జరుగును.



శ్రీ సూరపనేని శేషు కుమార్ గారు
TRSMA రాష్ట్ర, FEMA ఖమ్మం జిల్లా నాయకులు
జననం : 16-11-1962; మరణం : 30-07-2022

కుటుంబ సభ్యులు మరియు
బంధుమిత్రులు

ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్య సంఘాల సమాఖ్య (FEMA)
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

## క్షణం క్షణం .. భయం భయం

ఇప్పటికి గత నెలలో వచ్చిన గోదావరి ఉప్పెనతో సర్వం కోల్పోయిన వరద బాధితులు వెనువెంటనే రెండవ సారి గోదావరి ఉప్పొంగి చివరి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరువలో ప్రవహించడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోననే ఆందోళనలో క్షణం క్షణం భయం భయంతో గడుపుతున్నారు. ఇప్పటికే పోలవరం ముంపు మండలాలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కూనవరం, చింతూరు, వి.ఆర్.పురం, వరద ప్రభావిత ప్రాంతాల నుండి అనేక మంది పుట్టిన ఊరిని, బంధాలను తెంచ్చుకుని భద్రాచలం డివిజన్‌లోని వివిధ మండలాలలో తలదాచుకుంటున్నారు. అయితే సీడబ్ల్యూసీ అధికారులు నేడు ఉదయానికి 55 అడుగులకు చేరుకుంటుందని ప్రకటించడంతో జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు.

**–అధికారులతో అత్యవసరంగా సమావేశమైన జిల్లా కలెక్టర్ అనుదీప్**

భద్రాచలం వద్ద గోదావరి వరద 55 అడుగులకు చేరుకునే అవకాశం ఉన్నందున ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గోదావరి వరదలపై తీసుకోవాల్సిన ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నందున ముంపు ప్రాంతాల ప్రజలను ముందు జాగ్రత్త చర్యలుగా పునరావాస కేంద్రాలను తరలించడానికి సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. ముఖ్యంగా రానున్న 48 గంటలు చాలా కీలకమని ముంపుకు గురి అయ్యే గ్రామాలలోని జ్రలను అప్రమత్తంగా ఉండేలా సంబంధిత అధికారులు గ్రామంలోని కమిటీ సభ్యులను సంప్రదించి ప్రజలందరిని పునరావాస కేంద్రాలకు తరలించే విదంగా చర్యలు తీసుకోవాలని అవసరమైతే పోలీసు, రెవెన్యూ, సిఆర్‌పీఎఫ్ సభ్యులు ఒకరికొకరు సహకరించుకుని రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ప్రస్తుతం చర్ల, దుమ్ముగూడెం, మండలాల్లోని ఐదు గ్రామాలకు వరద ముంపు పొంచి ఉన్నందున అధికారులు పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని, అలాగే కంట్రీ బోట్స్ గజ ఈతగాళ్ళను మరియు లోకల్ పోలీసుల సహకారం తీసుకోవాలని అన్నారు. స్పెషల్ ఆఫీసర్లు గోదావరి తగ్గుముఖం పట్టే వరకు స్థానికంగానే ఉండాలని పునరావాస కేంద్రం సంబంధించిన సామాన్లు జనరేటర్ మంచినీరు వైద్యపరమైన సామాగ్రి ముందుగానే చేరవేసుకోవాలని, ఎవరు అజాగ్రత్తగా ఉండకూడదని సంబంధిత అధికారులకు సూచించారు. గతంలో రామాలయం చుట్టూ వర్షం నీరు చేరుకుని భక్తులు చాలా ఇబ్బందులు పడ్డారని అవి పునరావృతం కాకుండా వీస్తా కాంప్లెక్స్ దగ్గర దేవాలయం పరిసరాలలో మురికి నీరు చేరకుండా ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ముంపు ప్రాంతాలైన దుమ్ముగూడెం మండలంకు ముందుగానే ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను పంపడం జరిగిందని, అవసరమైతే వారి సేవలను వినియోగించుకోవాలని స్పెషల్ ఆఫీసర్‌కు ఆదేశించారు. రోడ్లపై వరద నీరు ప్రవహిస్తుంటే ప్రజలు ఆ రోడ్డును దాటకుండా చూసే విధంగా అక్కడ పోలీసులను కాపలా ఉంచాలని ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇండ్ల నుండి బయటకు రాకుండా చూడాలని ముఖ్యంగా ఎంపీవోలు, గ్రామ పంచాయతీ సెక్రటరీల ద్వారా వారి గ్రామాలలోని ప్రజలకు మైకుల ద్వారా ప్రచారం చేయించాలని, వరదల వలన ప్రజలు ఎవరు భయపడకుండా ధైర్యం చెప్పాలని, వీస్తా కాంప్లెక్స్ వద్ద 15 మోటార్లు సింగరేణి, ఐటీసీ వారి సహకారంతో అన్ని పనిచేసేలా సిబ్బంది ఉంచామని, గోదావరి కరకట్టల వద్ద ఇసుక బస్తాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, చిన్నవాగు, పెద్దవాగునైనా ప్రజలు దాటకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడానికి సిబ్బందిని అందుబాటులో ఉంచామని, అలాగే చర్ల, దుమ్ముగూడెం, బూర్గంపహాడ్ మండలాల్లోని కొత్తపల్లి, లింగాపూర్, వీరాపూర్, కందుకూరు, చింతిరియాల, సున్నంబట్టి, కాశీనగరం, ముంగువైబాదువా, ఉఉంచుపల్లి గ్రామాలలోని ప్రజలకు వరద ఎక్కువైతే ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, ప్రస్తుతం 18 బోట్లు, గత ఈతగాళ్ళు, ట్రాక్టర్లు అందుబాటులో ఉంచుకున్నామని కలెక్టర్‌కు వివరించారు. వరద ప్రాంతాలలో ఉన్న గర్భిణీ స్త్రీలను ముందస్తు జాగ్రత్తగా భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రికి మరియు కొత్తగూడెంలోని ఎంసీహెచ్ ఆసుపత్రికి తరలించాలని, అలాగే 108 వాహనము అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలని, ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు 50 బెడ్లతో సిద్ధంగాఉంచుకోవాలని, అలాగే అన్ని పీహెచ్‌సీలలో అత్యవసరమైన మందులు అందు బాటులో ఉంచుకోవాలని డిఎంహెచ్‌వోకు కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు ఎస్పీ మరియు జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు.–ఎగువ ప్రాంతాల నుండి ఉప్పొంగుతున్న వరద భద్రాచలం వద్ద బుధవారం ఉదయం 5 గంటలకు 49.8 అడుగులుగా ఉన్న నీటి మట్టం క్రమక్రమంగా పెరుగుతూ రాత్రి 9 గంటలకు 50.7 అడుగులకు చేరుకుంది. అయితే గోదావరి ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం, లక్ష్మీబ్యారేజీ, మేడిగడ్డ ప్రాజెక్టుల నుండి వరద ప్రవాహం ఉధృతంగా రావడంతో దీనికి తోడు తాలిపేరు ఉపనది పొంగడంతో గోదావరి ఉధృతి మరింత పెరిగి 55 నుండి 65 అడుగుల వరకు వచ్చే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ ప్రకటించారు. ఇప్పటికి కాళేశ్వరం కానీ, పేరూరు వద్ద కానీ గోదావరి వరద గంటకు ఒకటి నుండి రెండు అంగుళాల వరకు పెరుగుతూనే ఉన్నది. కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద తగ్గుముఖం పట్టిన 24 గంటల వరకు భద్రాచలం వద్ద గోదావరి వరద పెరుగుతూనే ఉంటుంది. దీనిని బట్టి గోదావరి వరద మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు అదికారులు అంచనా వేస్తున్నారు. గోదావరి ఉపనది తాలిపేరు ప్రాజెక్టు బుధవారం సాయంత్రం వరకు కూడా 6 గేట్లను ఎత్తి నీటి ప్రవాహాన్ని గోదావరి లోనికి విడిచిపెట్టారు. ఈ ప్రాజెక్టు నుండి 24,809 క్యూసెక్కుల నీరు గోదావరిలో కలుస్తుంది.

## జెండాని గౌరవించాలిగా

మన ముఖ్యమంత్రి కెసిఆర్ కూడా స్వాతంత్ర్య పోరాటాలు, వాటి అమృత ఫలాలపై ప్రసంగిస్తూ..,వజ్రోత్సవ వేడుకలను అంగరంగవైభవంగా జరపాలని పిలుపునిచ్చారు. ఆమేరకు ప్రభుత్వాంగాలన్నింటినీ సమాయత్తపరచి ఓ కార్యాచరణని చేతికందించారు. అన్ని ప్రభుత్వ శాఖలూ ఆయా స్థానిక ప్రజాప్రతినిధుల, స్వచ్ఛందసంస్థల సమన్వయంతో, పౌరసమాజాన్ని కలుపుకుని మురిసిపోయేందుకు తహతహలాడుతున్నాయి. జాతి యావత్తూ ఇప్పుడదే మూడ్‌లో ఉన్నది. సమావేశాల నిర్వహణ, థియేటర్లలో మహాత్ముని ఘనతను చాటిచెప్పే చలన చిత్రాన్ని బాలలకు చూపించి వారిలో అవగాహన పెంచడం..,ఒకటేమిటి, అసలు ఈరోజే దేశానికి విదేశీ పీడ విరగడయిందా అన్నంతగా సాగుతున్న సంబరాలను చూడ్డానికి రెండుకళ్ళు చాలవంటే అతిశయోక్తి కానేకాదు. ఇది మనందరి బాధ్యత కూడా. ఎందరో త్యాగధనులు తమ జీవితాలను ఫణంగా పెట్టి అందించిన ఈ మహద్భాగ్యంతో స్వేఛ్ఛావాయువులు పీల్చుకుంటున్నాం. దేశపౌరులుగా వారికి తరతరాలుగా రుణపడి ఉండాల్సిందే. ఐతే ఈ సందర్భంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న వజ్రోత్సవ "జాతీయ పతాకాల పంపిణీ ఘట్టం" లో మాత్రం అపశృతులు పలికాయా అనే సందేహాలు మాత్రం అందరిలో కలుగుతున్నాయి. గ్రామ పంచాయతీల ద్వారా ప్రతీ ఇంటికీ మువ్వన్నెల జెండాలను అందించారు. ఇళ్ళమీద వాటిని ఎగురవేయాలనేది సత్సంకల్పం. ఇది మన విధి కూడా. కాగా వాటి నాణ్యత బాగోలేదంటున్నారు. మరీ పలుచగా ఉండి చూడ్డానికి ఇబ్బందిగానే ఉందనే అభిప్రాయాలున్నాయి. ఈజెండాని ఎగరేయడానికి ఏదేని కర్రని దానికి తొడిగేందుకు ఇచ్చిన బొందుని కేవలం ఒక కుట్టుతోనే వదిలేయడంతో..,ఆ కుట్టు అసలు ఆగడంలేదు. విడిపోతున్నది. క్లాత్ క్వాలిటీ లేకపోవడమే కాకుండా ఇలా కేవలం మొక్కుబడిగా సప్లయ్ చేశారనే అసంతృప్తి మిగులుతున్నది. తెలంగాణా వ్యాప్తంగా 2.50కోట్ల జెండాలని పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అందుకు సహజంగానే పాలనాపరమైన ఆర్థిక వనరులు సమకూరుస్తారు కదా. ఐతే ఈ జెండాలు ఎక్కడ తయారయ్యాయి ? ఆ తయారీదారుకి ప్రభుత్వ పరంగా నిర్దేశించిన "క్లాత్ క్వాలిటీ" ఇప్పుడు సరఫరా చేసినదేనా ? లేక మరో నాణ్యతని నిర్దేశిస్తే దాన్ని విస్మరించి కమీషన్లు మింగారా ? అనే సందేహాలున్నాయి. వీటికి సమాధానాలు మండల లేదా జిల్లా స్థాయిలో ధృవపడదు. ఈ ఆర్డర్ రాష్ట్రస్థాయిలో ఇచ్చారు. ఎవరో సప్లయిర్ అన్ని జిల్లాలకూ అందించారు. మరి ఈ క్రమంలో నాణ్యత విషయంలో రాజీ పడ్డారా అంటే అదీ చెప్పలే. ఒకవేళ ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారమే క్వాలిటీ ఉన్నా ఉండిఉండవచ్చు. ఇదే నిజమైతే ఈ క్వాలిటీ మాత్రం ఎట్టిపరిస్థితుల్లో ఆమోదయోగ్యం కాదు. అసలు జెండాని నాలుగుసార్లు తెరిచి మూస్తే అదసలు ఎగరేయడానికి సహకరించే పరిస్థితి కనిపించడంలేదు. సహజంగా మన మనస్తత్వాలు ఎలా అలవాటుపడ్డాయంటే..,ఇలా పెద్దమొత్తంలో ఏదైనా ప్రభుత్వ జాబ్‌వర్క్ దక్కితే నాణ్యతా ప్రమాణాలను బురదలో తొక్కేసి అందులో కోటానుకోట్ల రూపాయాలు దండుకుంటారని అనుమానించడం ప్రహసనం (ఫార్స్) లా మారింది. స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్ళు గడుస్తున్నా ఈ జాడ్యం నరనరానా జీర్ణించుకుపోయింది. "నిజంగా అవినీతి జరుగకపోయినా..,ఏదో మింగేసి ఉంటారు లే తినకుండా ఎవడు చేస్తాడు" అని అనుమానించే స్థితికి సగటు పౌరుడు చేరిపోయి చాలా ఏళ్ళవుతున్నది కూడా. అందువల్ల ఈ జెండాల తయారీలో వాటి స్వరూపాన్ని చూస్తే "ఇదేం జెండా నాణ్యత..,ఏం కాస్త మంచి గుడ్డ పెట్టుకుంటే వీళ్ళ సొమ్ములేమైనా పోయాయా" అనే పెదవి విరుపులు పెద్దవాళ్ళ నుంచి వినిపిస్తున్నాయి. అంటారు ఎందుకంటే వాటిని ఇంటింటికీ పనిగట్టుకుని ప్రభుత్వ యంత్రాంగమే ఇస్తున్నది కదా. అందులో ఏదో లొసుగులు ఉన్నాయని తొందరపడి అనలే ం కానీ., ఇంకొంచెం నాణ్యం ఉంటే "వజ్రోత్సవాల వేళ" గౌరవంగా ఉండేది కదా అనే భావాలున్నాయి. ఒకవేళ సర్కార్ నిర్దేశించిన క్వాలిటీని కాలదన్ని "డైమండ్‌జూబ్లీ" పండుగవేళ కూడా ఎవడైనా కక్కుర్తి పడతాడా అలా జరిగి ఉండదులే అనే వారూ లేకపోలేదు.

**ఫ్లాగ్ కోడ్‌ని విధిగా అనుసరించాలి :**

జాతీయ పతాకాన్ని అమోదించిన సందర్భంలో పౌరులంతా విధిగా "ఫ్లాగ్‌కోడ్" అనుసరించాలనే నిబంధన విధించారు. " ప్రివెన్షన్ ఆఫ్ ఇంప్రాపర్‌యూస్ ఏక్ట్–1950, ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్ టు ది నేషనల్ హానర్ ఏక్ట్–1971" ల ద్వారా మన జాతీయ జెండా తయారీ వినియోగానికి సంబంధించి అనేక మార్గదర్శకాలు అందులో ఉన్నాయి. ముందుగా జెండా పొడవు వెడల్పుల సైజు ఎంత ఉండాలనేది చెప్పారు. ఈ విషయంలో 9రకాల కొలతల్ని చట్టంలో పొందుపరిచారు. ఈ సైజులను మాత్రమే విధిగా తీసుకోవాలన్నారు. దీని ప్రకారం ఇప్పుడు మన పాలనాయంత్రాంగం ఇంటింటికీ సరఫరా చేస్తున్న జెండా కొలతలను ఒక్కసారి పోల్చి చూస్తే ఆ తొమ్మిదింట్లో ఆరవ కొలతకు దగ్గరగా ఉన్నది తప్ప..,ఆ ఖచ్చిత కొలత లేదు. బహుశా రాష్ట్రంలో సప్లయి చేయబడిన పతాకాలన్నీ ఒకే సైజు ఉన్నాయా లేదా అనేది మాత్రం తెలియదు. ఎందుకంటే ప్రభాతవార్త వద్దకు వచ్చిన దాన్ని బట్టి మాత్రమే ఈ వ్యాసం అందిస్తున్నాం. మరి చట్టం నిర్దేశించిన ఖచ్చిత కొలతలు ఉండాల్సినప్పుడు ఇలా ఎందుకు జరిగిందో తెలియదు. రెండో ముఖ్య అంశం ఏమంటే జెండామీద పైభాగంలో కేసరి(ఆరెంజ్)–మధ్యన తెలుపు రంగు–కిందన ఆకుపచ్చ రంగులు ఉంటాయనేది అందరికీ తెలిసిందే. ఐతే ఫ్లాగ్‌మీద ఈ రంగుల ముద్రణ సమయంలో ఈ మూడూ సమాన కొలతలతో ఉండాలని సూచించారు. వజ్రోత్సవ వేళ పంపిణీ చేసిన జెండాల్లో ఈ నిబంధన కూడా సరిగా పాటించలేదని అవగతమవుతున్నది. యూనిఫాం మెజర్‌మెంట్ లేదు. మధ్యలో ఉన్న అశోకచక్ర గుర్తుని జెండాకి ఇరువైపులా ముద్రించాలని చట్టంలో స్పష్టంగా చెప్పారు. 1931 సిఐఇ కలర్ స్పెసిఫికేషన్స్ ప్రకారం కేసరి రంగు బ్రైట్‌నెస్ శాతం 21.5, తెలుపురంగు శాతం 72.6శాతం, ఇండియన్‌గ్రీన్ 8.9 శాతంగా కనిపించాలని కూడా చాలా గట్టిగా నిబంధన పెట్టారు. ఐతే తాజా ప్రజాపంపిణీ జెండాలమీద ఇదే స్పెసిఫికేషన్స్ పాటించారా లేదా అనేవిషయంలో కూడా ప్రభుత్వం పరిశీలించాలి. అంతేకాదు ప్రస్తుత పతాకాల మీద ఒకవైపు మాత్రం అశోకచక్ర ఏంబ్లమ్‌ని ముద్రించారు..,అదే ముద్ర వెనుకవైపు కూడా ట్రేస్ అవుతూ కనిపిస్తున్నది తప్ప రెండోవైపు ముద్రణ లేదు. ఈ విషయంలో నిబంధనలను పాటించారో లేదో కూడా గమనించాలి. ఎందుకంటే మనం మన స్వాతంత్ర్య వేడుకలను అతి పవిత్రంగా భావిస్తున్నాం. అదేస్థాయిలో ముఖ్యమంత్రి కెసిఆర్ కూడా శ్రమిస్తున్నారు. ఇలాంటి నిబంధనలను విధిగా పాటించాల్సిన ధర్మం అందరిమీదా ఉన్నది. చివరిగా మరోసారి చెబుతున్నాం. ఇవన్నీ మా స్థానిక గ్రామ పంచాయతీలు మాకు పంచిన మువ్వన్నెల జె ండాల ఆధారంగా మాత్రమే విశ్లేషించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 2.5కోట్ల జెండాలను అందించారు. అన్నిచోట్లా ఇలానే ఉన్నదని చెప్పడంలేదు. కానీ ప్రతీ చోటా పరిశీలన మాత్రం జరపాలి. ఎందుకంటే ఇంకా చాలా జిల్లాల్లో పతాక పంపిణీ జరగాల్సి ఉన్నది.

## దోచిపెడుతున్న మోడీ

**ఖమ్మంరూరల్ ఆగస్టు 10 ప్రభాతవార్త**

ౖదేశ సంపదను ప్రధాని నరేంద్ర మోడీ అదానీ, అంబానీలకు దోచిపెడుతున్నారని పీసీసీ చీఫ్ మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. దేశంలో ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్సే అని, రాజీవ్ గాంధీ ద్వారానే మన దేశంలో ఐటీ రంగం అభివృద్ధి జరిగినట్లు వివరించారు. ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా ఆజాద్‌కా గౌరవ్ యాత్రలో భాగంగా భట్టివిక్రమార్క కూసుమంచిలో ప్రారంభమైన పాదయాత్ర రెండవరోజు మద్దులపల్లి నుండి బుధవారం ఉదయం ప్రారంభమైన పాదయాత్రలో కార్యకర్తలు, నాయకులు, భారీగా ఆయన వెంట నడిచారు. వరంగల్ క్రాస్‌రోడ్డులో పెద్దఎత్తున పార్టీ శ్రేణులు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం పాదయాత్రలో పెద్దతండా సెంటర్‌లో ఆయన కార్యకర్తలను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో శ్రీశైలం, నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ వంటి అనేక ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. మాజీ ప్రధానులు నెహ్రూ, ఇందిరాగాంధీ అనేక ప్రభుత్వ సంస్థలను స్థాపిస్తే వాటిని నేటి ప్రధాని నరేంద్రమోడీ అదానీ, అంబానీలకు దోచిపెడుతున్నారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం నెహ్రూను పన్నెండు సంవత్సరాలు జైల్లో పెట్టినా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారన్నారు. లౌకికవాదం బతికుండాలని, మతాలన్నీ కలిసి ఉండాలని చెప్పిన గాంధీని బతికుండటానికి వీల్లేదని ఆర్.ఎస్.ఎస్. అనుంబధమైన బీజేపీ పార్టీకి చెందిన గాడ్సే చేత పట్టపగలు కాల్చి చంపిన భారతీయ జనతాపార్టీ దేశాన్ని పరిపాలించటం కంటే దారుణమైనది ఏమున్నదన్నారు. దేశం, రాష్ట్రాలు మొత్తం జాతిపితా పిలిచే గాంధీని కాల్చి చంపిన బిజేపీ ఏరకంగా పరిపాలిస్తుందో ఆలోచించాలన్నారు. ఆజాద్‌కా గౌరవ్ యాత్ర అంటే దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసంపాలుపంచుకున్న గాంధీని, నెహ్రూని, సుభాష్‌చంద్రబోస్, చిన్నతనమైనప్పటికీ స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న ఇందిరాగాంధీని మనం స్మరించుకోవటమే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు రాయల నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, మొక్కా శేఖర్, పాలేరు కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సంతోష్‌కుమార్, మద్ది వీరారెడ్డి, బోడా వెంకన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల పునరుద్ధరణ

**జిల్లాలో 374 ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఊరట**

**ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 10**

ఉపాదిహామీ పథకం కింద పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి పునరుద్ధరిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ఫీల్డ్ అసిస్టెంట్ల పునరుద్ధరణ ప్రక్రియను అధికారులు చేపట్టారు. దీంతో గత ఏడాదిన్నరకాలంగా విధులకు దూరంగా ఉంటున్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి వారి పాత స్థానాల్లోనే నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో జిల్లాలో 374 మంది ఫీల్డ్ అసిస్టెంట్లకు ఊరట లభించినట్లే. ప్రభుత్వ నిర్ణయంతో ఫీల్డ్ అసిస్టెంట్లు గురువారం డీఆర్‌డిఏ పీడీకి రిపోర్టు చేయనున్నారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

*మణుగూరు క్రైమ్,ఆగస్టు 10 ప్రభాతవార్త:*



మణుగూరు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ పని చేసే షేక్.సుబాన్ (42)విజయవాడ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. స్ధానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మణుగూరు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించే సుభాన్ విజయవాడ అత్తగారి ఇంటికి వెళ్లగా మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయం కాగా వెంటనే హైద్రాబాద్ తరలించగా చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందినట్లు తెలిసింది. మృతుడికి భార్య,ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## దొంగల సైదిరెడ్డి మృతదేహం లభ్యం



*ఖమ్మంక్రైం ఆగస్టు 10 ప్రభాతవార్త*

ఖమ్మంనగరం 16వ డివిజన్ అగ్రహారం కొత్తకాలనీలో నివాసం ఉంటున్న దొంగల సైదిరెడ్డి (45) ఈనెల 8వ తేదీన చేపలు పట్టడానికి బుట్టతీసుకుని వెళ్లి వాగు, మున్నేరు కలయిక దగ్గర చేపల బుట్ట పెట్టే ప్రయత్నంలో వరద ప్రవాహానికి కొట్టుకు పోయాడు. సమాచారం అందిన వెంటనే కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, ఆకుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్, స్ధానికుల ఆధ్వర్యంలో వరుసగా 3 రోజుల నుండి గాలింపు చర్యఉ చేపట్టగా బుధవారం సాయంత్రం 5.30గంటల సమయంలో మునిగిన దగ్గర నుండి 500 మీటర్ల సమీపంలో పొదలలో మృతదేహం బాగా ఉబ్బి పాడైన స్థితిలో దొరికిందని కార్పొరేటర్ తెలిపారు.

## ఫ్రీడం పార్కులో మొక్కలు నాటిన ఎమ్మెల్యే సండ్ర



*సత్తుపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త:*

దేశానికి స్వతత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పురస్కరించుకున్న సందర్భంగా 22 వ తేదీ వరకు నిర్వహించతలపెట్టిన వజ్రోత్సవ వేడుకలలో శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య సత్తుపల్లి అర్బన్ పార్కు ఆవరణలో ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ పార్కులో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిక్షించుకోవడంలో భాగస్వామ్యులు అవుతూ విస్తృతంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం వజ్రోత్సవ వన మహోత్సవం పేరిట మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. పట్టణంలో అతి దగ్గరలో అర్బన్ పార్కు ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుందన్నారు. ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడంతో పాటు మార్నింగ్ వాకర్స్‌కి ఎంతగానో ఉపయోపగపడుతుందన్నారు. అర్బన్ పార్కులో పలు రకాల సీతాకోక చిలుకలు, జింకలు, వన్య ప్రాణులు పర్యాటకులకు కనువిందుగా అలరిస్తున్నాయని తెలిపారు. అటవీశాఖ అధికారులుపలు రకాల సీతాకోక చిలుకలు, జింకలను మరియు వన్య ప్రాణుల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసీపీ ఎన్. వెంకటేష్, సీఐ టి. కరుణాకర్,ఎఫ్‌డీఓ సతీష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మున్సిపల్ కమిషనర్ కోడూరి సుజాత, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, డిసీసీబి డైరెక్టర్ , సొసైటీ అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య, మండల రైతు కన్వీనర్ గాదె సత్యం, ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్స్ ప్రసాద్, వీరపనేని రాధిక బాబీ, షేక్. చాంద్‌పాషా, రేంజ్ అధికారి వెంకటేశ్వర్లు, ఫారెస్టు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## 13వరకు రైతు భీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలి

*కామేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త:*



రైతుభీమా పథకం కొరకు 22జూన్ 2022నాటికి కొత్తగా పాస్‌పుస్తకాలు పొందిన రైతులు,ఇంకా రైతు భీమా పథకం కింద నమోదు కాకుండా మిగిలిపోయిన రైతులు వెంటనే తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారిని కలిసి ధరఖాస్తులు సమర్పించాలని కామేపల్లి మండల వ్యవసాయాధికారి బి.తారాదేవి బుధవారం కోరారు. ధరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 13వ,తేదీ ఆఖరి తేదీ కాబట్టి అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద ఇప్పటివరకు ఈ కేవైసీపూర్తి చేసుకుని రైతులు తక్షణమే కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా లేదా పీఎం కిసాన్ పోర్టల్‌ను సందర్శించి ఈ కేవైసీను తుది గడువు ఈ నెల 15వ తేదీ లోపల పూర్తి చేసుకోవాలని అన్నారు. లేని యెడల రాబోయే 12వ విడత నిధులు జమ కావు అన్నారు. కావున ఈవిషయాన్ని రైతులందరూ గమనించుకొని వెంటనే ఈ కేవైసీ చేసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖ ద్వారా తారాదేవి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ముమ్మరంగా మండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహించి రైతులను చైతన్య పరుస్తున్నట్లు వెల్లడించారు.

## వజ్రోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి

*కామేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త:*

75వ,స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా సగర్వంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకలలో భాగంగా గురువారం ఉదయం 6గంటలకు కామేపల్లి క్రాస్ రోడ్డు నుండి ఊట్కూరు గ్రామం వరకు 2కె రన్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ బుధవారం తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు,విద్యార్ధులు, జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వజ్రోత్సవాల్లో పాల్గొనడం భావి భారత పౌరుల బాధ్యతగా గుర్తెరిగి ఆసక్తి కలిగిన యువతీ యువకులు, యుజవన సంఘాలు పాల్గొన్నాలని కోరారు.

## ఘనంగా 75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు



*తిరుమలాయపాలెం ఆగస్టు 10 ప్రభాతవార్త*

ఘనంగా 75వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎంపీడీవో కార్యాలయంలో పోలీస్ స్టేషన్లో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ సి.ఐ.సతీష్, ఎస్.ఐ. వరాల శ్రీనివాస్, తహశీల్దార్ డి.పుల్లయ్య, ఎంపిడిఒ జయరామ్, ఎంపీపీ మంగీలాల్, మొక్కలు నాటి పలువురికి ఆదర్శంగా నిలిచారు. సిఐ సతీష్‌కుమార్ మాట్లాడుతూ 14 రోజుల పాటు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించాలని ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుద్దీపాలతో కార్యాలయాన్ని అలంకరించాలని అన్నారు. అనంతరం తహశీల్దార్ డి.పుల్లయ్య మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు బోడ మంగీలాల్, మండల రైతు బంధు సమితి కన్వీనర్ చావా శివరామకృష్ణ, ఎస్.ఐ. వరాల శ్రీనివాస్, ఎంపిడివో జైరామ్‌నాయక్, ఎం.పి.ఒ. రాజేశ్వరి, ఏపీవో నరసింహారావు, ఏపీఎం అలివేలుమంగ, పోలీస్ సిబ్బంది, హెడ్‌కానిస్టేబుల్ వెంకన్న, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వనమహోత్సవ వేడుకలు

*సత్తుపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త:*



75వ స్వతంత్ర వజ్రజోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని పంచాయతీలలో 6500 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కిష్టారం, చెరుకుపల్లి గ్రామ పంచాయతీలలో బుధవారం మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వజ్రోత్సవ వేడుకలలో ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ విద్యా చందన, మండల ప్రత్యేక అధికారి ధన్‌రాజ్, ఎంపీడీఓ వీరేశం, కిష్టారం మరియు చెరుకుపల్లి సర్పంచ్‌లు చెట్టుమాల రేణుకా ఈశ్వర్, వైస్ సర్పంచ్ కొలపనేని ధనుంజయ్, కిష్టారం ఎంపీటీసీ పాలకుర్తి సునిత రాజు, ఎంపీఓ కృష్ణ, ఏపీవో బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## తల్లాడలో ర్యాలీ నిర్వహించిన ముస్లిం సోదరులు

*తల్లాడ, ఆగస్టు 10, ప్రబాతవార్త*



మొహర్రం పర్వదినం సందర్భంగా బుధవారం రాత్రి తల్లాడ పట్టణంలో ముసి ్లం సోదరులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మొహర్రంకు ప్రత్యేకంగా నిలిచే హసేన్, హుస్సేన్ ప్రతిమలను ఊరేగించారు. డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో ముస్లింలు గేయాలను ఆలపిస్తూ పట్టణంలో ర్యాలీ నిర వ్వహించి ప్రత్యేకంగా తరలివెళ్లారు అనంతరం తల్లాడలోని ఈదుళ్ల చెరువు వద్ద ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీర్ల ముజావర్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఈసుబ్, కమిటి సభ్యులు చాంద్‌పాషా, జానీ, మెహరాజ్,షరీఫ్‌పాషా, సోందు, బడేమియా, రఫీ, ఫైజాన్ బాబు, యాకూబ్‌పాషా, అజిత, నాగుల్‌మీరా, సిలార్, వజీర, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అవకాశం ఇస్తే.. నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా

### -తల్లాడలో మట్టా దయానంద్ ఆసక్తికర వ్యాఖ్యలు



*తల్లాడ, ఆగస్టు 10, ప్రబాతవార్త*

త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికుడినైనా తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గ రూపురేఖలు మారుస్తానని తెరాస సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు డాక్టర్ మట్టా దయానంద్ స్పష్టం చేసారు. బుధవారం తల్లాడ మాజీ ఎంపిపి సరికొండ లక్ష్మీపద్మావతి గృహంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహానికి కార్డులు పంపిణీ కార్యక్రమ ఏర్పాటులో దయానంద్ చేసిన వ్యాఖ్యలు అక్కడ పాల్గొన్నవారికి అసక్తికరంగా మారాయి.

ఈ కార్యక్రమంలో సిపిఎం,కాంగ్రెస్ నాయకులు కూడా పాల్గొనగా మట్టా దయానంద్ మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గ ప్రజలు పొరుగువారిని ఎంఎల్‌ఏగా గెలిపించారని, తాను ఎప్పటినుండో నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నానని ఈ సారి తనకు ఎంఎల్ఏ అవకాశం కల్పించాలని పిలుపునిచ్చారు జిల్లా నుండి వలస వచ్చిన వారికి ఎంఎల్‌ఏగా అవకాశం ఇచ్చిన నియోజకవర్గ ప్రజలు ఈ సారి తనకే సంపూర్ణ మద్దతు ప్రకటిస్తే కచ్చితంగా బరిలో నిలిచి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని ప్రజలు రాజకీయాలకు అతీతంగా అవకాశం కల్పించాలని కోరారు. ఏది ఏమైనా దయానంద్ గడియారాల పంపిణీ కార ్యక్రమం సందర్బంగా దయానంద్ చేసిన చర్చనీయాంశంగా మారాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపిటిసి సబ్యులు దగ్గుల రఘుపతిరెడ్డి, సరికొండ వీరంరాజు గోపిశెటి ్ట వెంకటేశ్వర్లు,గొడుగునూరి లక్ష్మిరెడ్డి, తుమ్మలపల్లి రమేష్,గుంటుపల్లి వెంకటయ్య ఎర్రి నరసింహారావు, రంగారావు పాల్గొన్నారు

## ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

*కామేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త:*

కామేపల్లి లో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. తాహశీల్ధార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి డిమాండ్లతో కూడిన మెమెరాండంను డిప్యూటీ తాహశీల్ధార్ టి.రవీందర్‌కు అందజేశారు. నల్లజెండాలతో నిర్వహించిన ఈ నిరసన ప్రదర్శనలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ, జిల్లా నాయకులు మం దుల ప్రభాకర్ మాదిగ, మండల నాయకులు చిప్పలపల్లి రఘుపతి, మామిడాల మోహన్‌రావు, వెంకన్న, కోటేశ్వరరావు, ముక్కల ము, పగిడిపల్లి సతీష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**డాక్యుమెంట్లు పోయినవి**

ఖమ్మం నగరానికి చెందిన ఆకటి వంశీ, తండ్రి శ్రీనివాస్ తన ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్లను జిరాక్స్ తీయించుకోవటానికి ఆటోలో బయలుదేరి జెడ్పీ సెంటర్‌లో గల జేకే జిరాక్స్‌లో జిరాక్స తీయించుకొని తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళుతుండగా డాక్యుమెంట్లు గల కవరు మార్గమధ్యంలో పోయినట్లు ఇంటికి వెళ్లిన తర్వాత గుర్తించారు. దీనిలో భూమికి సంబంధించిన డాక్యుమెంట్ పేపర్లు పడిపోయాయి. డాక్యుమెంట్ నెం 3148/1966 ఈ డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన ఎడల వారు మీ దగ్గరలో గల పోలీస్ స్టేషన్లో ఇవ్వగలరు. లేదా సెల్‌కు కాల్ చేసి తెలుపగలరు. **సెల్: 9032088307**




## వరద బాధిత జర్నలిస్టులకు వితరణ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



వరద బాధిత జర్నలిస్టులకు విశ్వహిత సేవ ట్రస్ట్ హైద్రాబాద్ సౌజన్యంతో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ ఓరుగంటి సురేష్‌కుమార్, ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, దుర్గావాహిని జిల్లా సంయోజక చెక్క కళ్యాణి, బూర్గంపహాడ్ ప్రఖండ దుర్గా వాహిని కొండపునేని రామారావు, బూర్గంపహాడ్ ప్రఖండ అధ్యక్షులు సంయోజిక పూజారి వారి సహాకారంతో ఇటీవల గోదావరి వరదలకు తీవ్ర నష్టపోయిన బూర్గంపహాడ్ పరిధిలోని పనిచేస్తున్న పలువురు జర్నలిస్టులకు తమ వంతు సహాయ సహకారాలుగా నిత్యావసరాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రజలకు, అధికారులకు మధ్య వారధిల పనిచేసే జర్నలిస్టులకు ఈ గోదావరి వరదల వలన తీవ్ర ఇబ్బందులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఈ నేపథ్యంలో తమ వంతు సహకారం అందించ డానికి విశ్వహిందూ పరిషత్ తెలంగాణ సేవా విభాగం ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం, ఆయిల్‌బ్లాక్ లైట్స్‌తో పాటు జాతీయ పతాకం అందజేశారు.

## సేవా కార్యక్రమాల్లో పాల్గొనండి

**-రాయపూడి సింబల్‌ఆఫ్ యూనిటీ పిలుపు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దేశంలో నలుమూలల్లో ఉన్న రాయపూడి సింబల్ ఆఫ్ యూనిటీ సభ్యులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలని డా.రాయపూడి రాజేష్, ప్రగతి దంపతులు పిలుపునిచ్చారు. డబ్ల్యూ.హెచ్.వో మెంబర్, ఎన్‌ఎంసీ వైస్ ప్రిన్సిపల్ ఆఫ్ మెడికల్ కాలేజీ మధ్యప్రదేశ్ డా.రాయపూడి రాజేష్, ప్రగతి వివాహ వార్షికోత్సవం సందర్భంగా మండల పరిధిలోని రేగుబల్లి గ్రామంలో బుధవారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాయపూడి కుటుంబసభ్యులు సామాజిక కార్యక్రమాల్లో ముందుండి సేవా ధృక్పథంతో స్వచ్ఛందంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాయపూడి సింబల్ ఆఫ్ యూనిటీ పలు సంఘ సేవా కార్యక్రమాలు నిర్వహించిందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాయపూడి సంతోషరావు, జెట్టి సుందర్‌రావు, సకినాల సాగర్, రాయపూడి యేసురత్నం, రాయపూడి పురుషోత్తం, రాయపూడి సంగీతరావు, రాయపూడి పుష్పరాజు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు భద్రాద్రిమహిళా మండలి వితరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాద్రి మహిళా మండలి వారు వరద బాధితుల సహాయార్థం పాటిమాలగూడెం, రాయన్నపేట వద్ద 150 కుటుంబాల వారికి నిత్యావసర వస్తువులు, బియ్యం, దుస్తులు పంపిణీ చేశారు. దీనికి సహాయ సహకారాలు అందించిన సభ్యులు మహిళా మండలి అధ్యక్షురాలు నందూరి అనురాధ కృతజ్ఞతలు తెలిపారు. జీ.పద్మ, లాయర్, ఎస్.నర్మద, లాయర్ రమణ, ప్రసన్న, లక్ష్మి, మల్లికా ప్రభామణి, విజయ్, మనోజ్ పాల్గొన్నారు.



# వజ్రోత్సవ వనమహోత్సవ సంబురాలలో గ్రీన్ భద్రాద్రి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



గ్రీన్ భద్రాద్రి, భద్రాచలం మరియు గ్రామ పంచాయితీ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్వతంత్ర భారతావని వజ్రోత్సవ వనమహోత్సవ సంభరాలలో భాగంగా స్థానిక నన్నపనేని మోహన్ స్కూల్ నందు మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గ్రామ పంచాయతీ ఈ.ఓ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వజ్రోత్సవ వన మహోత్సవ సంబురాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో మనం కూడా భాగస్వాములం అవ్వడం మన అదృష్టంగా భావిస్తున్నామని, గ్రీన్‌భద్రాద్రి వారు గత 10 సంవత్సరాల నుండి మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో వీరు మరిన్ని కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం గౌరవాధ్యక్షులు జీ.శివశంకర్‌రావు మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరు మొక్కలు నాటితేనే ప్రకృతి విలయాలు రాకుండా ఉంటాయని, పర్యావరణ పరిరక్షణ కేవలం మొక్కలు పెంచడం ద్వారానే జరుగుతుందని అన్నారు. అదేవిధంగా గ్రీన్‌భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు మాట్లాడుతూ .. ఈ వజ్రోత్సవ వన మహోత్సవంలో భాగస్వాములం అవ్వడం మన అదృష్టమని, ఎంతో త్యాగఫలమే మన దేశస్వాతంత్ర్యం అని, మొక్కలు నాటడం కూడా దేశ సేవలో భాగమే అని, మాకు అన్ని రకాలుగా సహకారాన్ని అందిస్తున్న గ్రామపంచాయతీ ఈవో వెంకటేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌భద్రాద్రి ప్రధాన కార్యదర్శి చారుగుళ్ళ వెంకటనాగభూషణం, కోశాధికారి శ్రీరంగం సంపత్, గౌరవాధ్యక్షులు శివశంకర్‌రావు, లయన్ గోళ్ళభూపతిరావు, బోగాల శ్రీనివాసరెడ్డి, పరిమి సోమశేఖర్, ఎంఈవో సమ్మయ్య, బిర్రు సుధాకర్, రాచమళ్ళ రాము, స్వరూప్, గంగాభారతి, సీతామహాలక్ష్మి, లక్ష్మి, సీత, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి భారత జాతీయ పతకం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బుధవారం స్థానిక తహసిల్దార్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతులమీదుగా ఆజాదీకామృత్ మహోత్సవ్‌లో భాగంగా ఇంటింటికి భారత జాతీయ పతాకిన్న అందించే కార్యక్రమాన్ని ప్రారించారు. కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి, డీసీసీ సోషల్‌మీడియా తరుణ్‌మిత్రా, జలీల్, పీరినాకి నవీన్, వేముల వెంకటేశ్వరరావు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు రూ.10,000 ఇవ్వాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలో గోదావరి పట్టి నిరాశయులు అయిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నష్ట పరిహారం అందించాలని సిపిఐ మండల కార్యదర్శి ముವ్వ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ ముంపు జరిగిన ప్రదేశంలో కొంతమంది పక్షపాతంగా వ్యవహారిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని ఇందులో రాజకీయం చేస్తే చహించేది లేదని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు నిస్వార్థంగా వ్యవహారించాలని పేదలపై కక్ష సాధింపు సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు సప్కా నాగేశ్వరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పాండవుల బిక్షం, సిద్దారపు సుబ్బారెడ్డి, యువజన సంఘం జిల్లా నాయకులు జాహుర్, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, ముదిగొండ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ప్రకటించిన రూ.100కోట్ల నిధులు వెంటనే మంజూరు చేయాలి

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**

భద్రాచలంక్రైం,ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణానికి రక్షణ కవచంగా ఉన్న గోదావరి కరకట్ట పొడిగించి, ఎత్తు పెంచే పనులను యుద్ధ ప్రాతిపదికిన ప్రారంభించాలని, ముఖ్యమంత్రి ప్రకటించిన రూ.100కోట్ల నిధులు వెంటనే మంజూరు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు డిమాండ్ చేశారు. గోదావరి వరద ముంపుకు గరైన శిల్పి నగర్ కాలనీ వాసులకు బండారు చంద్రరావు ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో గోదావరి వరదల వలన భద్రాచలం పట్టణంలో వివిధ కాలనీలలో ముంపునకు గరై నష్టపోయిన వారిని ఆదుకోవటంలో బండారు చంద్రరావు బీసీఆర్ ట్రస్ట్ సేవలు బాగున్నాయని అన్నారు. పార్టీ కార్యాలయం చంద్రరావు భవనంలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారని చెప్పారు. బాధిత కుటుంబాలకు బియ్యం కిరాణా సామాన్లు కూరగాయలు దుప్పట్లు పంపిణీ చేసినట్లు సుదర్శన్ రావు చెప్పారు. శిల్పి నగర్‌లో గోదావరి వరద వలన నష్టపోయిన కుటుంబాలకు బిసిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసాని ఐలయ్య నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు, నున్న నాగేశ్వరరావు, ఎర్ర శ్రీకాంత్, ఎల్.బాలరాజు, ఏ.సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, బిసిఆర్ ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్ బాబు, ట్రస్ట్ సభ్యులు సంతోష్ కుమార్, యు.జ్యోతి, జి.లక్ష్మికాంత్, కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## వరద బాధితులకు రోటరీ క్లబ్ ఆఫ్ హైద్రాబాద్ ఆధ్వర్యంలో వితరణ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :




ఇటీవల సంబవించిన గోదావరి వరదలకు నిరాశ్రయులైన బాధితులకు రోటరీ క్లబ్ ఆఫ్ హైద్రాబాద్ మావేరిక్స్ ఆధ్వర్యంలో ఒక్కో కిట్టు రూ.1200ల విలువ గల కిట్‌ను (రెండు దుప్పట్లు,వంటపాత్రలు 2,ప్లేట్లు 2,చెంచాలు, గరిటెలు తదితర) నిత్యావసర వస్తువులను 950 మంది వరద బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర మరియు గుంటూరు ప్రకాశం జిల్లాల రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి, అన్నపూర్ణ చేతులమీదుగా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బూసిరెడ్డి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ .. తాను చేసిన అభ్యర్థన మేరకు తాము స్పందించి రోజ్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో వరద బాధితులకు సహాయం అందించేందుకు ముందుకు వచ్చారని, అందులో భాగంగా అమర్నథ్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ హైద్రాబాద్ మావేరిక్స్ క్లబ్ సభ్యులు బూర్గంపహాడ్ మండలంలో నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం గ్రామంలోని వరద ముంపుకు గురైన ఒడ్డెర కాలనీ, కమ్మబజారు, గుమ్మూరు కొత్తకాలనీ, లంబాడా కాలనీ, ధోభి కాలనీ, నాయపకోళ్ళ కాలనీలలోని వరద బాధితులకు ఈ కిట్లు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. 950 మందికి నిత్యం ఉపయోగపడే విధంగా కిట్‌ను అందజేస్తున్నందుకు రోటరీ క్లబ్ ఆఫ్ ఓవర్ క్లబ్ వారికి డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి అజయ్‌కుమార్, ప్రొద్దుటూరు వనశ్రీ, తాడిపినేని సురేష్‌బాబు, గోగినేని శేఖర్, దేశిని లక్ష్మీనారాయణ, నల్లూరు మాధవి, కే.విజయలక్ష్మి, అనిత, డి.కవిత తదితర సభ్యులుగా పాటుగా భద్రాచలం రివర్‌సైడ్ కల్బ్ అధ్యక్షులు హనుమంతరావు, గంజి సంపత్, సూరెడ్డి సందారెడ్డి, పత్తా అశోక్‌రెడ్డి దౌపాటి రామకృష్ణ, ఐటం రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను గౌరవించుకుందాం

మధిర,ఆగస్టు 10, ప్రభాతవార్త :



భారతీయులుగా ఉన్న మనం దేశభక్తిని చాటుతూ... జాతీయ పతాకాన్ని గౌరవించవల్సిన అవసరం ఉన్నదని సీఐ ఒడ్డెబోయిన మురళి పేర్కొన్నారు. బుధవారం స్వాతంత్ర్య దినోతనసవం వేడుకలను పురస్కరించుకొని సర్కిల్ పోలీస్ శాఖ ఆద్వర్యంలో టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్‌హెచ్‌వోలు, సిబ్బందితో కలిసి ఆయన మొక్కలు నాటారు. దేశమంతా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు జరుపుకుంటున్న ఈ తరుణంలో ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఆవిష్కరించే అవకాశం ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు. జాతీయ జెండాను ఎగురవేసే క్రమంలో కొన్ని చోట్ల అవగాహన రాహిత్యం వలనో,లేదా కట్టిన జెండా పొరపాటున గాలికి కిందపడినా,లేదా కోతులు ఉన్న ప్రాంతంలో కోతులు కింద పడవేసిన సందర్భాలు ఏర్పడిన ఇప్పుడు బాధ్యతతో దానిని తిరిగి యధా స్దానంలో ఉంచేందుకు చొరవ చూపాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ రూరల్ ఎస్సైలు సతీష్‌కుమార్, నరేస్ పాల్గొన్నారు.

## డెంగ్యూ,మలేరియా వ్యాధులపై అవగాహన



మధిర, ఆగస్టు 10, ప్రభాతవార్త :

సీజనల్ వ్యాధుల నివారణపై బుధవారం దెందుకూరు పీహెచ్‌సి వైద్యులు పారామెడికల్ సిబ్బంది మధిర పట్టణంలో అవగాహన సదస్సులను నిర్వహించారు. డా।7 శశిదర్ ఆద్వర్యంలో ఎస్సీ కాలనీ బాపూజీ రోడ్డులో 4రోడ్ల కూడలి నందు పారా మెడికల్ సిబ్బంది దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ నివారణ చర్యలు పాటించాలని, డెంగ్యూ వ్యాధి, మలేరియా వ్యాధిపై సంపూర్ణంగా ప్రజలకు వివరాంచారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ దోమల నివారణలో జాగ్రత్తలు పాటించండంటూ ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత గురించి తెలియపరిచారు. చిరు వ్యాధులకు తగిన మందులు అందించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎస్ రమాదేవి, హెచ్‌ఎస్ సుబ్బలక్ష్మి,హెచ్‌ఎస్ లంకా కొండయ్య, హెల్త్ విజిటర్ బి కౌసల్య, ఆశానోడల్ పర్సన్ ఎఎన్ఎం వి విజయ్‌కుమారి, 2వ ఎఎన్ఎం ఆర్ విజయలక్ష్మి, ఎల్టి నరేంద్ర, మలేరియా నివరాణ వర్కర్స్ బ్రిడింగ్ చెక్కర్స్ ఎస్‌కె బాజీ, వేమూ వెంకయ్య, ఆశా కార్యకర్తలు మార్తామ్మ, సుజాత, ఐసీడీఎస్ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. కైండ్లీ స్వచ్ఛంద సంస్ధ వాలంటీర్లు పలు రకాల వ్యాధులపై ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సంస్ద డైరెక్టర్ వి అనూష బృందం, ఆరోగ్య సిబ్బందితో కలిసి స్వచ్ఛందంగా పలు ఆరోగ్య పథకాలపై అవగాహన పరుస్తున్నారు.

## వర్గీకరణపై బీజేపీ నిర్లక్ష్యాన్ని ఎమ్మార్పీఎస్ నిరసన




మధిర,ఆగస్టు 10, ప్రభాతవార్త :

ఎస్సీ వర్గీకరణపై బీజేపీ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రంగా శ్రేణులు నిరసన ప్రదర్శన చేశారు. బుధవారం నిర్వహించిన ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు కనకపూడి దాసు ఆద్వర్యంలో పాల్గొన్న నియోజకవర్గ ఎంఎస్‌పి సీనియర్ నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ.... ఎస్సీల వర్గీకరణ చట్టబద్దత కల్పించడం బీజేపీ నిర్లక్ష్యాన్ని మేము ఖండిస్తున్నామని, వర్గీకరణ చేయకుంటే రాజకీయవేటు తప్పదని హెచ్చరించారు. ఎస్సీలు వర్గీకరణపై బీజేపీ స్పష్టమైన వైఖరి తెలియజేయాలని లేకుంటే రాజకీయంగా బీజేపీనిపతనం చేయటం ఖాయమని వర్గీకరణపై స్పష్టమైన వైఖరి తెలియచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు దాసు మాదిగ,సాల్మన్ మాదిగ, పవన్ మాదిగ, విద్యార్ది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షానికి పోలీస్ స్టేషన్ చుట్టు ప్రాంగణమంతా మురికినీరునిల్వ




బోనకల్, ఆగస్టు 10, ప్రభాతవార్త :

బోనకల్ మండలంలో గత కొనినన రోజుల నుండి కురుస్తున్న వర్షానికి స్దానిక పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల, ఎదురుగా ఉన్న గోడ ప్రక్కన ఖాళీగా ఉన్న ఆర్టీసీ స్తలంలో వర్షానికి మురికినీఉ నిల్వ ఉండడంతో దోమల వల్ల అనేక వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, ఎవ్వరు పట్టించుకోకపోవడంతో అక్కడికి నిత్యం పలు సమస్యలతో పోలీస్ స్టేషన్‌కి వచ్చే వారు దోమలు, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న క్రమంలో బోనకల్ ఎస్సై తేజావత్ కవిత వెంటనే స్పందించి మాజీ సర్పంచ్ ఎసెకె వజీర్ సహకారంతో జేసీబితో నిల్వ ఉనన మురికి నీటిని బయటికి పంపించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు, బాలస్వామి, నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్,శేఖర్, ఎస్‌కె సైదా, సత్యంబాబు, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీడం పార్కులో 75మొక్కలు నాటిన సర్పంచ్

బోనకల్, ఆగస్టు 10, ప్రభాతవార్త :

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75వసంతాలు పూర్తయిన సందర్బంగా



రాష్ట్ర ప్రభుత్వం 15రోజుల పాటు నిర్వహించే స్వాతంత్ర్య భారత వజ్రోత్సవం వేడుకల్లో భాగంగా బోనకల్ మండల కేంద్రంలో ఆర్‌వోబి క్రింద నాటిన మొక్కలను బుధవారం పరిశీలిస్తున్న ఎంపీడీవో వేణుమాదవ్, ఎస్సై కవిత, తహాశీల్దార్ రావూరి రాధిక, పార్కు ఆవరణలో ఫ్రీడం పార్క్ ఏర్పాటు చేసి 75 మొక్కలు నాటారు. కాలుష్య నివారణకు, ప్రజల జీవన ప్రయాణాలను పెంపొందించేందుకు పచ్చదనం మరీంతగా పెరిగే విధంగా వివిధ పద్దతిలో విస్తృతంగా మొక్కలు నాటాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వజ్రోత్సవ వన మహోత్సవం పేరిట ఈ కార్యక్రమానికి చేపట్టినట్లు ఎంపీడీవో వేణుమాదవ్ మాట్లాడుతూ... పార్క్‌ను ఏర్పాటు చేయడంతో ప్రజలకు ఆహ్లాదమైన వాతావరణాన్ని, ప్రకృతి మానసిక వికాసానికి తోడ్పడటంతో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మణ్, యుఆర్డీ శాస్త్రి ఏఎస్ఐ నాగరాజ,వెలుగు ఏపీఎం పద్మలత, ఏపీవో కృష్ణవేణి,పంచాయితీ కార్యదర్శికిరణ్,పంచాయితీ గుమ్మస్తా పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన లింగాల

మధిర,ఆగస్టు 10, ప్రభాతవార్త :

మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లిలో 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా వన మహోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, అడిషనల్ కలెక్టర్ మొగిలి స్నేహలత, మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, కమిషనర్ రమాదేవి,కౌన్సిలర్లు మేడికొండ కళ్యాణి, కిరణ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

**– వజ్రోత్సవాలపై అధికారులతో సమీక్ష**

స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతంపై జడ్పీ చైర్‌పర్సన్ లింగాల కమల్‌రాజు అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండల పరిసత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, సీఐ ఓ మురళి, టైన్ ఎస్సై సతీష్‌కుమార్, రూరల్ ఎస్సై నరేష్, మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి, చైర్ పర్సన్ మొండితోక లతలతో పాటు మండల పరిధలోని అన్ని ప్రభుత్వ శాఖల ముఖ్య అధికారులు ఈ



కార్యక్రమానికి హాజరైయ్యారు. ఈ సందర్బంగా లింగాల మాట్లాడుతూ.... జాతీయ వాదాన్ని దేశభక్తిని ప్రతిబింబించేలా రోజువారి రూపొందించిన కార్యక్రమాలను విజయవంతం అయ్యేలా సమిష్టిగా కృషిచేయాలనికోరారు. ఇంటింటా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే కార్యక్రమంను ఎటువంటి నిబంధనల అవరోధాలు లేకఉండా కొనసాగేలా చూడాలని ఆయన కోరారు.




## 2కే రన్‌ని విజయవంతం చేయండి



ఎర్రుపాలెం,ఆగస్టు 10, ప్రభాతవార్త :

75వ భారతీయ జాతీయ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా నేడు జరుగు 2కే రన్‌ని విజయవంతం చేయాలని బుధవారం తహాశీల్దార్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేవంలో తహాశీల్దార్ తిరుమలచారి,ఎస్సై మేడా ప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాసరావులు పేర్కొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ....గురువారం ఉదయం 6.30గంటలకు స్దానిక పోలీస్ స్టేషన్ దగ్గర నుండి బైపాస్ రోడ్డు మీదుగా తహాశీల్దార్ కార్యాలయం వరకు 2కే రన్ ఉంటుందని తెలిపారు. రియల్ ప్రజలందరూ మమేకమై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేఆయలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ కరుణాకర్‌రెడినడ, ఆర్ఐ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలి



బోనకల్, ఆగస్టు 10, ప్రభాతవార్త :

స్వాతంత్ర్య దినోత్సవ స్వర్ణ ఉతనసవాల్లో భాగంగా ఆళ్ళపాడు గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఆద్వర్యంలో ప్రతి ఇంటింటించి జెండా పంపిణీ బుధవారం ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ....పంచాయితీ పరిధిలో ప్రతి ఇంటికి క్రమ తప్పకుండా జాతీయ జెండాలు ప్రతి ఇంటిపై ఈ నెల 13వ తేదీన ప్రతి ఇంటిపై మన జాతీయ స్వర్ణ పథకాన్ని కట్టాలని సూచించారు. అనంతరం దేశమంతా 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా వనమహోత్సవంలో ఆళ్ళపాడు కెవిఎం జడ్పీఎస్ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో 75వ వారనోత్సవం ఆకార వనమహోత్సవం సింహాసనంతో 75మొక్కలను నాటి స్కూల్ పిల్లలుచే ఆకార వన మహోతనసవం చేయనైనది. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పరశురామ్, ప్రధానోపాద్యాయులు ఎ రమేష్, పీఈటి మాధవరావు, ఉపాద్యాయులు, మహిళా ఉపాద్యాయురాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# ఫ్రీడం పార్కుల ఏర్పాటు

<u>చంద్రుగొండ, ఆగస్టు 10 - ప్రభాతవార్త:</u> రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వజ్రోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని బెండాలపాడు గ్రామ పంచాయతీలో పల్లె ప్రకృతి వనంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా ఫ్రీడం పార్కు ఏర్పాటు చేశారు. 75వ స్వతంత్ర ఉత్సవాల్లో జాతీయ జెండా పార్కులో చిత్రాలను ఏర్పాటు చేసి అందులో మొక్కలు నాటారు. అదే విధంగా మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పాటశాలల్లో పార్కుల్లో వజ్రోత్సవంలో భాగంగా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లోని అధికారులు ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ జెండా అందజేశారు ఈ వారం



రోజులు జరుపుకునే ఉత్సవాల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ పార్వతి, ఎంపీడీవో అన్నపూర్ణ, తహసీల్దార్ రవికుమార్, ఎంపీవో తులసీరాం, జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, ఎస్సై విజయలక్ష్మీ, అటవీ అధికారులు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ లలిత, పంచాయతీ సెక్రటరీ సతీష్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం ఎంతో పుణ్యం

<u>కొత్తగూడెం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:</u>



స్వాతంత్ర్య సమరయోదులను స్మరించుకోవడం ఎంతో పుణ్యమని కౌన్సిలర్ పోలోజు సత్యనారాయణచారి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మొక్కలు నాటి అనంతరం ఇంటింటికీ జాతీయ జెండాలు అందించారు. ప్రతీ ఇంటిపై జాతీయ జెండాలు ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు మంగీలాల్, అంగన్‌వాడీ టీచర్ లత, ఆర్‌పీ అరుణ, ఆయాలు, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

## దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలి

<u>కొత్తగూడెం టౌన్, ఆగస్టు 10 - ప్రభాతవార్త:</u>



భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటాలని కౌన్సిలర్ బోయిన విజయ్‌కుమార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో ఇంటింటికీ తిరుగుతూ బుధవారం జాతీయ జెండాలను అందించారు. ప్రతీ ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాలు ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ రవి, అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మీ, శ్రీదేవి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అన్నదానం ప్రారంభించిన నరాటి ప్రసాద్

<u>ములకలపల్లి, ఆగస్టు 10 - ప్రభాతవార్త:</u> మండలంలోని విజయపురి కాలనీలో ఉన్న ముత్యాలమ్మ వారి దేవస్థానం 2వ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శివాలయం కమిటీ చైర్మన్ నరాటి ప్రసాద్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు చేశారు. అమ్మవారి చల్లని దీవెనలతో ప్రజలు అంతా సుఖసంతోషాలతో ఉండే విధంగా పంటలు పండి సిరులు కురవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్, సునీల్, శివ, సంపత్, రవి, శివాజీ, శ్రీదేవి, వెంకటమ్మ, చిట్టి సరోజిని పాల్గొన్నారు.



## ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

**- మొక్కలు నాటిన సీఐ, ప్రజా ప్రతినిధులు**

<u>జూలూరుపాడు, ఆగస్టు 10 - ప్రభాతవార్త:</u>



స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పడమటి నర్సాపురంలోని మెగా పల్లె ప్రకృతివనంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా పలు రకాల మొక్కలు నాటారు. 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మూడు రంగులతో జాతీయ జెండా చిత్రపటాన్ని వేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ... దేశ చరిత్ర, గొప్పతనం గురించి వివరించారు. తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీవో తాళ్లూరి రవి, సీఐ వసంతకుమార్, జెడ్పీటీసీ కళావతి, ఎంపీవో దండ్యాల రామారావు, ఎఫ్ఆర్‌వో ప్రసాదరావు, ఎస్సై పోటు గణేష్, సర్పంచ్‌లు కట్రం మోహన్‌రావు, శాంతిలాల్, శాంతిరాం, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మొహరం సందర్భంగా అన్నదానం

<u>పాల్వంచ, ఆగస్టు 10 - ప్రభాతవార్త:</u>



ముస్లీంల పవిత్రమైన పర్వదినమైన మొహరం సందర్భంగా జరిగిన అన్నదానం కార్యక్రమాన్ని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. బుధవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో ముస్లీం మైనార్టీ నాయకులు ఎండీ మస్తాన్ ఖురేషి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆయన అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండె వీరహన్మంతరావు, పెద్దమ్మగుడి డైరెక్టర్ బేతంశెట్టి విజయ్, బోగిని సందీప్, ముస్లీం మైనార్టీ నాయకులు ఎండీ మస్తాన్ ఖురేషి, ఎండీ ఖాజా, యాకూబ్, ఖదీర్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు జెండాలు పంపిణీ

<u>కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 10 - ప్రభాతవార్త:</u> దేశ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు తెలంగాణ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయి. సీఎం కేసీఆర్, సింగరేణి సంస్థ సీఎండీ శ్రీధర్, డైరెక్టర్లు, ఏరియా జీఎం నరసింహారావు ఆదేశాల మేరకు దేశకీర్తిని దశదిశలా వ్యాపించేలా వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆగస్టు 15న ప్రతీ ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేసేలా సింగరేణి కార్మికులు, అవుట్ సోర్సింగ్ కార్మికులు, అధికారులకు జాతీయ జెండాలను అందజేశారు. జాతీయ జెండా ప్రాముఖ్యాన్ని వివరిస్తున్నారు. చిన్నా, పెద్దా అని తేడా లేకుండా అందరికీ మువ్వన్నెల జెండాలు పంచుతూ దేశభక్తిని పెంపొందిస్తున్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం

<u>ములకలపల్లి, ఆగస్టు 10 - ప్రభాతవార్త:</u>



భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ములకలపల్లి రేంజ్ పరిధి తిమ్మంపేట పంచాయతీలో బుధవారం నూతన ప్లాంటేషన్‌లో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. స్థానికులను ప్లాంటేషన్‌కు పిలిచి వారితో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ నీలమయ్య, స్థానికులు తంద్ర ప్రభాకర్‌రావు, కోంద్రు రవి, పోతుగంటి క్రాంతి, గుగులోత్ భాస్కర్, బూక్యా పద్మలు పాల్గొన్నారు.

## గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో వజ్రోత్సవ వేడుకలు

<u>కొత్తగూడెం టౌన్, ఆగస్టు 10 - ప్రభాతవార్త:</u> 75వ వజ్రోత్సవ కార్యక్రమాలను ఎంతో ఘనంగా జరుపుకోవాలని కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కమిషనర్ నవీన్‌కుమార్ సూచనల మేరకు 16వ వార్డులో మొక్కలు నాటారు. ఇంటింటికీ జాతీయ జెండాలను పంచారు. ప్రతీ ఒక్కరూ ఆగస్టు 15న ప్రతీ ఒక్కరి ఇంటిపై జాతీయ జెండాను కాషాయం రంగుపైకి, పచ్చరంగు కిందికి వచ్చే విధంగా జెండాను ఎగురవేయాలని కోరారు. హెచ్‌ఎం ఖాసీం, టీచర్లు కృష్ణయ్య, చంద్రనాగు, వార్డు ఆఫీసర్ లక్ష్మణ్, ఆర్‌పీలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా

<u>లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 10 - ప్రభాతవార్త:</u> స్వాతంత్ర భారత వజ్రోత్సవం సందర్భంగా మండలంలోని ప్రశాంతినగర్ పంచాయతీ రామచంద్ర డిగ్రీ కాలేజీలో 75 ఆకారంతో 750 మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సోనా, ఎఫ్‌డీవో అప్పయ్య, ఎంపీడీవో రామారావు, మండల పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, ఎంఆర్ఐ రాంబాబు, ప్రశాంత్‌నగర్ సర్పంచ్ చంద్రశేఖరన, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్, సర్పంచ్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఫ్రీడంరన్‌లో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలి: చైర్‌పర్సన్

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 10 - (ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గురువారం ఉదయం 6 గంటలకు 75వ స్వాతంత్ర్య భారత్ వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా టూకే రన్ పోస్టాఫీస్ సెంటర్ నుంచి పాత డిపో సెంటర్ వరకు నిర్వహించడం జరుగుతుందని చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్‌లు పాల్గొంటారని చెప్పారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వజ్రోత్సవాల్లో భాగంగా ఆగస్టు 8 నుంచి 22వ తేదీ వరకు ముగింపు వేడుకల వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా 11వ తేదీన ఫ్రీడం రన్ ఉంటుందని, దీని ద్వారా ప్రజల్లో అడుగడుగునా దేశభక్తి భావన కల్పించేఉలా స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి ప్రజలందరిలో మేలుకొలిపేలా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ ఫ్రీడం రన్‌లో పాఠశాల విద్యార్థులు మొదలుకొని ఉద్యోగులు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.




## ఫ్రీడం రన్‌లో అందరూ పాల్గొనాలని

కొత్తగూడెం క్రైం, ఆగష్టు 10 - (ప్రభాతవార్త):



75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్రీడం రన్‌లో అందరూ పాల్గొనాలని వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ పిలుపునిచ్చారు. పోస్టాఫీస్ సెంటర్ నుంచి ఉదయం 6 గంటలకు ప్రారంభమై లక్ష్మీదేవిపల్లిలోని మార్కెట్ యార్డు వరకు ఈ రన్ ఉంటుందని, పట్టణ ప్రజలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

## శ్రీఇంక్లైన్ పంచాయతీలో ఫ్రీడం పార్కు ఏర్పాటు

చుంచుపల్లి, ఆగష్టు 10 - (ప్రభాతవార్త):

మండలంలోని శ్రీ ఇంక్లైన్ పంచాయతీలో బుధవారం ఫ్రీడం పార్కును ఏర్పాటు చేశారు. 75 ఆకారంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాదావత్ శాంతి, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, అటవీ రేంజ్ ఆఫీసర్, సిబ్బంది, 2 టౌనర్ ఎస్సై, ఆర్ఐ, ఐకేపీ సిబ్బంది, పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి, ఏపీవో, ఈజీ, టీఏలు పాల్గొన్నారు.



## ఉల్వనూరులో జెండాలు పంపిణీ

పాల్వంచ, ఆగష్టు 10 - (ప్రభాతవార్త):

మండలంలోని ఉల్వనూరు పంచాయతీలో స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా మూడవ రోజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ జెండాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

జూలూరుపాడు, ఆగష్టు 10 - (ప్రభాతవార్త):

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ వైరా నియోజకవర్గ నాయకులు బానోత్ విజయభాయ్ అన్నారు. ఈ మేరకు బుధవారం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. నియామకాలు, నిధులు లేక ఆగమవుతున్న ప్రభుత్వ విద్యా విధానం తదితర అంశాలపై చర్చించారు. సమరశీల ఉద్యమాల ద్వారానే విద్యారంగ సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. కేంద్ర జీడీపీలో ఆరు శాతం కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం కేటాయించాలని సూచించిన నేటి పాలకులు ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం 2020 రద్దు చేయాలని, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయంబర్స్ తక్షణమే విడుదల చేయాలని, ఈ మహాసభకు 33 జిల్లాల నుంచి 700 మంది విద్యార్థి ప్రతినిధులు హాజరవుతారని, కొత్తగూడెంలో 26,27,28 తేదీల్లో జరిగే ఈ రాష్ట్ర మహాసభలు జరుగుతాయని, ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్ర నరేంద్రకుమార్, జర్పుల ఉపేందర్, ఎస్‌కే చాంద్‌పాషా, పగడాల అఖిల్, వీరభద్రం, పత్తిపాటి మహేష్, వెంకటేష్, వంశీ, రాము తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

జూలూరుపాడు, ఆగష్టు 10 - (ప్రభాతవార్త):



మండల పరిధిలోని పడమటి నర్సాపురం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన బబాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఐటీడీఏ సబ్జెక్ట్ రిసోర్స్ పర్సన్స్ టి.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు విద్యార్థుల సామర్థ్యాలను బుధవారం పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు, విద్యార్థులకు బోధిస్తున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వడ్డిస్తున్న మెనూ, ల్యాబ్ రికార్డులు, పాఠశాలలో పరిశుభ్రత పరిశీలించారు. విద్యార్థులకు అందించిన సాధన వర్క్ పుస్తకాల అభ్యాసన తదితర అంశాలను నివేదిక రూపంలో ఐటీడీఏ పీవోకు అందిస్తామని రిసోర్స్ పర్సన్స్ పేర్కొన్నారు. వీరి వెంట ఆశ్రమ పాఠశాల హెచ్ఎం రమేష్ పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఖచ్చితంగా అధికారం మాదే

- తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని మళ్లీ మొదలైన తనయుడి పెత్తనం
- విలేఖరుల సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ

పాల్వంచ, ఆగష్టు 10 - (ప్రభాతవార్త):



వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఖచ్చితంగా బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ అన్నారు. పాల్వంచ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంతో పాటు నియోజకవర్గంలో కూడా కాషాయ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అరాచక పాలనను అంతం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజలు కేంద్రంలో , రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు రాజీనామా చేయకుండానే తెరాసలో జంప్ అయ్యారని, ఇంకోసారి ప్రజలు అలాంటి వారికి ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. అదే విధంగా వనమా వెంకటేశ్వరరావు గతంలో జరిగిన ఎన్నికల్లో ఇవే నా చివరి ఎన్నికలు అని అన్ని పార్టీల మద్దతుతో ఎన్నికల్లో గెలిచి తాను తన కొడుకు డబ్బు, అధికార దాహం కోసం అధికార పార్టీలో చేరి నియోజకవర్గ అభివృద్ధి ముసుగులో డబ్బులు సంపాదించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. పారిశ్రామిక ప్రాంతం అయిన కొత్తగూడెం నియోజకవర్గం ప్రజల అభివృద్ధిని గాలికి వదిలేసి కుటుంబం, వారి అనుచరుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని కొడుకు మళ్లీ నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ శాఖలో తన పెత్తనం చలాయిస్తున్నాడని, ఇతని వల్ల ఇప్పటికే నియోజకవర్గంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, ఇతని మీద తక్షణమే రౌడీషీట్ తెరవాలని డిమాండ్ చేశారు. వనమా కుటుంబానికి రాజకీయ మనుగడ లేదని, ఉన్న ఈ కొద్ది సమయంలోనే అధికారాన్ని అడ్డుపెట్టుకొని అయ్యా కొడుకులు అడ్డంగా డబ్బులు సంపాదిస్తున్నారని ఆరోపించారు. ల్యాండ్ మాఫియాకు శాండ్ మాఫియాకు అండగా ఉంటూ కమీషన్‌లకు కక్కుర్తి పడుతూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, ఈ నియోజకవర్గంలో చందాలు, దందాలు లేకుండా అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ ప్రకటించే ప్రత్యేక నిధులు రావాలంటే వనమా రాజీనామా చేయాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. వీరి రాజకీయ జీవితానికి ముగింపు పలకడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఈ రాష్ట్రంలో ఈటెల రాజేందర్ రాజీనామాతో దళితబంధు వచ్చిందని, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో పది లక్షల కొత్త పింఛన్లు వచ్చాయని, అదే విధంగా మన నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వనమా రాజీనామా చేయాల్సిందేనని అన్నారు. గతంలో పనిచేసిన మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు కూడా ఓట్లప్పుడు తప్పా ప్రజలకు కనపడరని, జలగం కూడా ఓడిపోగానే తనను నమ్ముకున్న వారిని కూడ నట్టేట ముంచి తాను హైదరాబాద్‌కు పరిమితం అయ్యారన్నారు. ఈ నియోజకవర్గంలో రాజకీయంగా పదవులు ఉన్న లేకపోయినా నిత్యం నేను పుట్టి పెరిగిన ఈ ప్రాంతం ప్రజలకు అందుబాటులో ఉండేది నేనే అని, వచ్చే ఎన్నికల్లో ఒక్కసారి తనకు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని చెప్పారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు మానుపురి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో యడ్లపల్లి శ్రీనివాస కుమార్, పానిశెట్టి వెంకటేశ్వర్లు, కోనేరు నాగేశ్వరరావు, గంధం ప్రసాద్ గౌడ్, రాపాక రమేష్, సర్దార్ సురేష్, దుర్గా ప్రసాద్, ప్రశాంత్, లక్ష్మణ్, సందీప్, నర్సాదాసు, వెంకటేశ్వర్లు, ప్రసాద్, కనకరాజు, వీరస్వామి, ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## ఫ్రీడం రన్‌లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలి

చుంచుపల్లి, ఆగష్టు 10 - (ప్రభాతవార్త):



75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఉదయం జరిగే ఫ్రీడం రన్‌లో అందరూ పాల్గొనాలని చుంచుపల్లి ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్, తహసీల్దార్‌లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ నుంచి లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డు వరకు ఈ రన్ ఉంటుందని, మండల ప్రజలు, అధికారులు, పోలీసులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రైల్వేలో సదుపాయాలు కల్పించాలని ఎంపీకి వినతి

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 10 - (ప్రభాతవార్త):

రైల్వే సదుపాయాల నిమిత్తం రైల్వే బోర్డుతో సంప్రదించే సమావేశంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్‌కు కావాల్సిన సదుపాయాలపై ప్రస్తావించాలని కొవ్వూరు రైల్వేలైన్ సాధన కమిటీ చైర్మన్ కొదమసింహం పాండురంగాచార్యులు కోరారు. ఈ మేరకు బుధవారం ఎంపీ నామా నాగేశ్వరరావుకు మెయిల్ ద్వారా లేఖను పంపించారు. జర్నలిస్టులందరికీ రైలు ప్రయాణం టిక్కెట్‌లో గతంలో ఉన్న రాయితీ కల్పించాలని, ప్రజలకు ప్రభుత్వానికి సార్థియైన వీరిని విస్మరించవద్దన్నారు. పాండురంగాపురం నుంచి సారపాక వరకు బడ్జెట్ మంజూరు చేయాలని, డోర్నకల్ నుంచి బీడీసీఆర్ వరకు డబుల్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరారు.

## నారాయణరావుపేటలో వనమహోత్సవం

### - పాల్గొన్న కలెక్టర్, ఎస్పీలు

*కొత్తగూడెం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*



స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం వేడుకల్లో భాగంగా బుధవారం పాల్వంచ మండలం నారాయణరావుపేట గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవంలో జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా 10వ తేదీ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 75 ఆకారంలో మొక్కలు నాటాలని సూచించినట్లు చెఅప్పరు. ఈ ఆదేశాల ప్రకారం 750 మొక్కలతో 75 ఆకారంలో బుధవారం మొక్కలు నాటడం జరిగినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లోనూ, మండల కేంద్రాల్లోనూ వన మహోత్సవం చేసినట్లు ఆయన వివరించారు. ఈ పార్కులకు ఫ్రీడం పార్కులుగా నామకరణం చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా యంత్రాంగంతో కలిసి ఈ వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని అన్నారు. అనంతరం కలెక్టర్, ఎస్పీలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో మధుసూదన్ రాజు, డీపీవో రమాకాంత్‌లు పాల్గొన్నారు.

## పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో మొక్కలు నాటిన ఎస్పీ

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*



స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకల్లో భాగంగా జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ అయిన హేమచంద్రాపురంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ డి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఎస్పీ డాక్టర్ వినీత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నర్విహిస్తున్న స్వాతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తమవంతు బాధ్యతగా అన్ని కార్యక్రమాల్లో భాగస్వాములుఆ పాల్గొంటున్నారన్నారు. మొత్తం 75 మొక్కలను అందించారు.

## రుద్రంపూర్‌లో 50 అడుగుల జెండా ఏర్పాటు

*కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు వజ్రోత్సవాల కోసం స్థానిక రుద్రంపూర్ సంతలో సింగరేణి ఆధ్వర్యంలో వేడుకలకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నారు. రుద్రంపూర్ సంతగ్రౌండ్‌లో 50 అడుగుల జెండాను ఆవిష్కరించడానికి జరుగుతున్న ఏర్పాట్లను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, డీవైజీఎం సివిల్ సూర్యనారాయణతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సూపర్‌వైజర్ బెనహర్, శ్రీనివాసులు, ఆర్గనైజర్లు గూడెల్లి యాకయ్య, నిమ్మల రాజు, మోహన్‌రెడ్డి, బొంతు శ్రీనివాస్, కవిరాజు, కరుణాకర్, నర్సింగం, హరీష్, రెహమాన్‌లు పాల్గొన్నారు.



# నేడు శేషుకుమార్ సంస్మరణ సభ

### శేషుకుమార్ మృతి తీరని లోటు

### - ప్రైవేటు విద్యాసంస్థయాజమాన్యల సంఘం సమాఖ్య

*ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 10 ప్రభాతవార్త*



ఖమ్మంలోని బల్లేపల్లి నిర్మల స్కూల్ అధినేత, ట్రెస్మా రాష్ట్ర, ఫెమా జిల్లా నాయకులు సూరపునేని శేషుకుమార్ సంస్మరణ సభ నేడు గురువారం బల్లేపల్లి నిర్మల స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్య సంఘాల సమాఖ్య జిల్లా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం న్యూఇరా స్కూల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంకితభావం, నిబద్ధత, పోరాట పటిమ, వాక్పటిమ కల్గిన సూరపునేని శేషుకుమార్ భౌతికంగా మనమధ్య లేకపోవటం తీరని లోటని పేర్కొన్నారు. నాణ్యమైన విద్య, ఉన్నతమైన విలువల కోసం ఆయన పడిన తపన మరువలేనిదని, వేలాదిమంది విద్యార్థులను అత్యుత్తమ విద్యాప్రమాణాలు అందించి ఉన్నత శిఖరాలకు చేరుకునేలా తీర్చిదిద్దిన మహనీయుడు శేషుకుమార్ అని కొనియాడారు. ఈ సందర్భంగా న్యూఇరా విద్యాసంస్థల అధినేత ఐ.వి.రమణ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల ఔన్నత్యాన్ని పతాకస్థాయిలో ఉంచటంలో శేషుకుమార్ ముందుండి పోరాడిన వ్యక్తని, ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగాను, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక రాష్ట్ర అధికార ప్రతినిధిగాను బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రైవేటు పాఠశాలల ఉనికిని నలుదిశలా చాటిచెప్పిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన మనమధ్య లేనప్పటికీ ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని పేర్కొన్నారు. హార్వెస్ట్ విద్యాసంస్థల అధినేత రవిమారుత్ మాట్లాడుతూ విద్యావేత్త సూరపునేని శేషుకుమార్ మహానిష్క్రమణగావించటం ప్రైవేటు విద్యాసంస్థలకు తీరని లోటని, ఆయన చూపిన మార్గం భవిష్యత్తు తరాలకు ఆదర్శప్రాయమని కొనియాడారు. ప్రైవేటు విద్యాసంస్థల నిర్వహణకు, వాటిని స్థాపించేందుకు అనేక ఒడిదుడుకులు ఎదురైనప్పుడు ఆయా సమస్యల పరిష్కారం కోసం కోర్టు మెట్లెక్కి అనుకూలంగా తీర్పులు తీసుకువచ్చారని, ప్రభుత్వంతో పోరాడి పలు జీవోలను సాధించగలిగిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన గత నెల 30తేదీన గుండెపోటుతో మరణించే ముందు కూడా ఖమ్మంలోని వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయానికి వెళ్లి వారితో మాట్లాడుతుండగా తీవ్ర గుండెనొప్పి వచ్చిందని, ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ ఫలితంలేకుండా పోయిందని ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. నేడు జరిగే సంస్మరణ సభకు ఆత్మీయులు, శ్రేయోభిలాషులు రెండు జిల్లాల నుండి పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్య సంఘాల సమాఖ్య నాయకులు ఎక్సలెంట్ శేషగిరి, అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామచంద్రరావు, అప్పారావు, ప్రియదర్శిని నవీన్, న్యూవిజన్ విద్యాసంస్థల అధినేత సి.హెచ్.జి.కె.ప్రసాద్, వీరారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

### -ఇంటర్ బోర్డు రిటైర్డ్ కమీషనర్ డా.చక్రపాణి

### -రాజ్యాంగంపై అవగాహన కల్పించుకోవాలి

### -రిటైర్డ్ హైకోర్టు జడ్జి పీ.ఎస్.నారాయణ

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలను ఆంధ్రప్రదేశ్ ఇంటర్‌బోర్డు రిటైర్డ్ కమీషనర్ డా.చక్రపాణి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి పీ.ఎస్.నారాయణ, భద్రాచలం ఐటిడిఏ పీవో గౌతమ్ పోట్రు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జరిగిన ఇంటరాక్ట్ కార్యక్రమంలో తొలుత ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు మాట్లాడుతూ .. గురుకులం పిల్లలకు ఐటిడిఏ ద్వారా అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. చిన్న పిల్లల ధ్యేయంగా విద్య అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జేఈఈ రిజల్ట్స్‌లో కూడా గిరిజన పిల్లలు తమ ప్రతిభ చాటి ర్యాంకులు సాధించారని వివరించారు. విద్యార్థినిల ప్రగతికి పకడ్బందీ ప్లాన్ రూపొందించి అందుకు అనుగుణంగా విద్యాసంస్థలను నడుపుతున్నట్లు పేర్కొన్నారు. అంధ్రప్రదేశ్ రిటైర్డ్ హైకోర్టు జడ్జి పీ.ఎస్ నారాయణ మాట్లాడుతూ .. భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను వివరించారు. చట్టాలపై అవగాహన కల్పించారు. రాజ్యాంగంలో ఏ నిబంధన .. ఏ అంశాన్ని తెలుపుతుందో సోదాహరణంగా పేర్కొన్నారు. నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులని అన్ని విషయాలను అవగాహన చేసుకోవాలని, రాబోయే కాలంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ఇంటర్ బోర్డు రిటైర్డ్ కమిషనర్ డా.చక్రపాణి మాట్లాడుతూ .. ప్రొజెక్టర్ ప్రజెంటేషన్ ద్వారా అనేక అంశాలను విద్యార్థులకు వివరిస్తూ ప్రత్యేకంగా ఇంటరాక్ట్ అయ్యారు. పత్రికలను ప్రతి ఒక్కరు చదవాలని, అందులో అనేక అంశాలను నేర్చుకోవాలని సూచించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల ప్రాధాన్యతను తెలిపారు. రాష్ట్రం, దేశం, భౌగోళిక పరిస్థితులు సుదీర్ఘంగా తెలిపారు. రాష్ట్రాల్లో ప్రధాన అంశాలను చర్చించారు. భారత దేశ స్వాతంత్రోద్యమ ఆవశ్యతను, గాంధీ మహాత్ముడు దేశవిదేశాల్లో నిర్వహించిన పాత్రను వెల్లడించారు. డిజిటల్ ఆవశ్యకతను, ఇంటర్నెట్ ఇంపార్టెన్స్ గురించి వివరించారు. అనేక ఆర్థిక అంశాలను కూడా చర్చించారు. అనంతరం పాఠశాల, కళాశాల అధ్యాపకులు, టీచర్స్‌తో పాటు ఇంటరాక్ట్ అయ్యారు. గిరిజన గురుకుల పిల్లతో కలిసి అతిధిలందరూ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, పాఠశాల కళాశాల అధ్యాపకులు, టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా వ్యాప్తంగా ఫ్రీడం రన్

### - అందరూ పాల్గొని విజయవంతం చేయాలి : ఎస్పీ వినీత్

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*



స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా గురువారం నాడు చేపట్టిన ఫ్రీడం రన్‌లో పౌరులు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ భావాన్ని చాటిచెప్పాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహిస్తునన వజ్రోత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వం ప్రతీ రోజు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడంలో భాగంగా జిల్లాలోని పట్టణ, మండల కేంద్రాలలో వేల మందితో ఈ 2కే ఫ్రీడం రన్‌ను నిర్వహించాలని ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇందులో విద్యార్థులు, క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులు, కళాకారులు, ప్రజలు, ప్రజా సంఘాలు, మీడియా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర ఆర్గనైజేషన్లు అందరూ పాల్గొనాలని కోరారు. కొత్తగూడెం పోస్టాఫీస్ నుంచి మార్కెట్ యార్డు వరకు ఈ ఫ్రీడం రన్ ఉంటుందని చెప్పారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ అటవీ శాఖ ఆధ్వర్యంలో భద్రాచలం రేంజ్, డివిజన్ పరిధిలోని దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం సౌత్ బీట్‌లో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీవో బీ.బాబు, పలువురు ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం ఎవెన్యూ ప్లాంటేషన్‌లు, పల్లెప్రకృతి వనాలు, అటవీ శాఖ ద్వారా చేపట్టే ప్లాంటేషన్‌ల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో అటవీ శాతం పెరిగిందని, దాని వలన వర్షాలు సమృద్ధిగా పడతాయని, సమస్థ జీవకోటికి ప్రాణదారమైన ఆక్సిజన్‌ను మొక్కలు అందిస్తాయని అన్నారు. దీని వలన రాబోయే భావి తరాలకు కూడా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో రంజిత, ఆర్లగూడెం డిఆర్‌వో డి.కృష్ణ, లచ్చిగూడెం సర్పంచ్ ఇర్ప చంటి, ఆర్లగూడెం సర్పంచ్ కొర్సా సునీత, ఎంపీటీసీలు పాయం లలిత, పెనుబల్లి సీతమ్మ, కొమరం వెంకటేశ్, పలువురు అటవీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఇంటింటికి గులాబీ మొక్కలు పంపిణీ చేసిన మేయర్

కార్పొరేషన్ ఆగస్టు 10 ప్రభాతవార్త



స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం సందర్భంగా వనమహోత్సవంలో భాగంగా ఖమ్మం నగరం 37వ డివిజన్‌లోని పెంటగడ్డబజార్, కమాన్‌బజార్, కస్బాబజార్ ప్రాంతాల్లో ప్రతి గడపకు ఒక గులాబీ మొక్క, మువ్వన్నెల జాతీయ జెండాను డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మన్ ముఖ్తార్‌షేక్, సిడిపిఒ కవిత, మెప్మా డిఎంసి సుజాత, ఆర్.పి.లు సరిత, కృష్ణకుమారి, అంగన్‌వాడీ టీచర్లు గీతాభవాని, నాగమణి, భవాని, డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య, డివిజన్ జవాన్ ఫణి, టీఆర్ఎస్ నాయకులు గందె వినయ్, సమద్, కొండలు, పారిశుద్ధ్యం సిబ్బంది పాల్గొన్నారు.

## వాహన యజమానులు తమ వాహనాలు తీసుకుపోండి

### పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్

ఖమ్మంక్రైం ఆగస్టు 10 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో వదిలి వేయబడిన, క్లైయిమ్ చేయని వివిధ రకాల వాహనాలకు సంబంధించిన వాహన యజమానులు తమ వాహనాలను తీసుకుపోవాల్సిందిగా తెలియజేస్తూ ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఏ వ్యక్తులుగాని, రుణ సంస్థలు గానీ క్లైయిం చేయని వివిధ రకాలకు చెందిన 106 వాహనాలు ఖమ్మం కమిషనరేట్ పోలీసుల ఆధీనంలో ఖమ్మం పోలీసు శిక్షణా కేంద్రంలో భద్రపర్చడం జరిగింది. ఖమ్మం సిటీ పోలీస్ యాక్ట్ 2016 అనుసరించి ఈ వాహనాలను బహిరంగ వేలం వేసేందుకు పోలీసు అధికారులు నిర్ణయించటం జరిగింది. కావున ఈ వాహనాలకు సంబంధింత యజమానులు కాని, రుణ సంస్థలు కానీ బహిరంగ వేలం ప్రకటన వెలువడిన ఆరునెలలోపు ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా లేదా తమ వాహనాలను తిరిగి పొందాలనుకున్నా సంబంధిత వాహన యజమానులు, రుణ సంస్థలు వాహనానికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలతో ఖమ్మం పోలీస్ కమిషనర్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మరిన్ని వివరాలకు ట్రాఫిక్ సి.ఐ. అశోక్, సెల్‌నెం.7901143517, 8897371330లో మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని కమిషనర్ తెలిపారు

**ఫ్రీడం రన్ విజయవంతం చేయాలిః పోలీస్ కమిషనర్**



స్వాతంత్ర్య భారత వజ్రోత్స వాలను పురస్కరించుకొని ఈనెల 11న జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఫ్రీడం రన్‌లో పౌరులు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ భావాన్ని చాటి చెప్పాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ పిలుపునిచ్చారు. 2కె ఫ్రీడంరన్ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం ప్రతి మండలానికి 100 ఫ్రీడం రన్ టీ షర్ట్స్‌ను పంపిణీ చేసేందుకు సర్దార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వం ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందేనని ఇందులో భాగంగా జిల్లాలో వేలమందితో 2కె ఫ్రీడం రన్ నిర్వహించాలని ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇందులో పాఠశాల, కళాశాలల విద్యార్థులు, క్రీడాకారులు, కళాకారులు, విద్యార్థులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా ఘనంగా వనమహోత్సవం

ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 10

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకలను పురస్కరించుకొని బుధవారం నగరంలో వనమహోత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి నగరంలోని లకారం పార్కు, జిల్లా రిజిస్ట్రార్‌కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లకారం బండ్ వెంట 925 మొక్కలు, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ఆవరణలో 10 మొక్కలు నాటినట్లు తెలిపారు. హోమ్‌స్టెడ్ మొక్కల పంపిణీగా 75వేల మొక్కలు, జాతీయ జెండాతో పాటు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. వజ్రోత్సవాలను పురస్కరించుకొని లకారంలో 75 ఆకారంలో



మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా రిజిస్ట్రార్ అశోక్‌కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, కార్పొరేటర్లు కె.కృష్ణ, రమాదేవి, ఎం.లక్ష్మి, కె.మురళి, ఎఫ్.ఆర్.ఒ. బి.రాధిక, డిప్యూటీ రేంజ్ అధికారి కె.లక్ష్మీపతి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డీఆర్‌డీఏలో ఘనంగా వనమహోత్సవం

ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 10



భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకలను పురస్కరించుకొని బుధవారం నగరంలో డీఆర్‌డివో కార్యాలయంలో వనమహోత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ ఎం.విద్యాచందన, అడిషనల్ పి.డి. డి.శిరీష కార్యాలయంలో 75 ఆకారంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వజ్రోత్సవాలను పురస్కరించుకొని వనమహోత్సవంలో భాగంగా కార్యాలయంలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పి.డి.లు చుంచు శ్రీనివాస్, డి.లలితకుమారి, వెంకటరాజు, డిపిఎం దర్గయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఉచిత హోమియో వైద్యశిబిరం

ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 10



సీజనల్ వ్యాధుల నియంత్రణకు గాను ఉచిత హోమియో వైద్యశిబిరం ప్రారంభించిన కార్పొరేట్ యం.జగన్ బుధవారం ఖమ్మం కార్పొరేషన్ పరధిలోని 3వ డివిజన్‌లో ప్రభుత్వ హోమియో వైద్యశాల ఖమ్మంవారు ఉచిత హోమియో వైద్యశిబిరంను ప్రారంభించిన 3వ డివిజన్ కార్పొరేటర్, సీనియర్ వైద్యాధికారి డాక్టర్ కె.సి.హెచ్.నరసింహారావు ఆధ్వర్యంలో క్యాంప్ ప్రారంభించారు. ఈ వైద్యశిబిరం ఖమ్మం హోమియో వైద్యశాల సీనియర్ వైద్యాధికారి కె.సి.హెచ్.నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వైద్యశిబిరంలో వైద్యులు డాక్టర్ సంఘమిత్ర, డాక్టర్ శారద, ఫార్మాసిస్ట్‌లు డి.జయశ్రీ, యస్.ప్రకాష్, కె.ప్రియాంక, పి.గణపతిరెడ్డి, వెంకటరెడ్డి, కె.రామనరసు, బి.వెంకటరాజు మొదలగు వారు పాల్గొని వైద్యశిబిరం విజయవంతం చేశారు. వైద్యశిబిరంలో 187 మంది వివిధ రకాల రోగులకు మందులు పంపిణీ చేయటం జరిగింది.



## మహిళను వేధించిన డాక్టర్‌ను ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలి

### పి.ఒ.డబ్ల్యు, పి.వై.ఎల్ ఆధ్వర్యంలో ఆర్‌ఎంఓకు వినతిపత్రం

కార్పొరేషన్ ఆగస్టు 10 ప్రభాతవార్త



ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే సదరం శిబిరానికి తన తండ్రికి సహాయంగా ఉండేందుకు వచ్చిన ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించటంతో పాటు శారీరకంగా సహకరించాలని ఒత్తిడి చేసిన ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్‌ను ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని ఆర్.ఎం.ఒ. బొల్లికొండ శ్రీనివాసరావుకు ప్రగతిశీల మహిళా సంఘం పిఒడబ్ల్యు, ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిఒడబ్ల్యు జిల్లా కార్యదర్శి సి.హెచ్.శిరోమణి, పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి జె.భరత్ మాట్లాడుతూ ఎంతో మంది దివ్యాంగులకు ప్రోత్సాహం అందించేందుకు సర్టిఫికెట్లు మంజూరు చేసి తద్వారా ప్రభుత్వ పథకాలకు సంబంధించిన లబ్ధిని చేకూర్చేందుకు ఏర్పాటు చేసిన సదరం శిబిరం క్యాంపులను ప్రభుత్వ హాస్పిటల్‌ను కేంద్రం చేసుకోవడం దారుణమని వారు విమర్శించారు. మహిళా మండలి సభ్యురాలు గత నెల 7న నిర్వహించిన సాధారణ క్యాంపుకు తన తండ్రికి సహాయంగా ఉండేందుకు వస్తే అక్కడి డాక్టర్ మహిళ పట్ల నీచంగా ప్రవర్తించటం, శారీరకంగా సహకరించాలని ఒత్తిడి చేయటం దుర్మార్గమైన చర్య అని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాయకులు ఆవుల మంగతాయి, జిల్లా సహాయ కార్యదర్శి టి.ఝాన్సీలక్ష్మి, జిల్లా నాయకులు ఇమిడి చైతన్య, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు చందు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కమిషనర్ కార్యాలయంలో వనమహోత్సవం

ఖమ్మంక్రైం ఆగస్టు 10 ప్రభాతవార్త

వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ అన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమాల్లో భాగంగా నేడు వనమహోత్సవం కార్యక్రమం జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పోలీస్ కమిషనర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండల కేంద్రం, గ్రామపంచాయతీల్లో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసి మొక్కలు నాటే కార్య క్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా పోలీస్ శిక్షణ కేంద్రంలో 750 పండ్ల మొక్కలతో పాటు టేకు, ఉసిరి, జామ, నిమ్మ, సీతాఫల్, దానిమ్మ, పప్పాయ, మొక్కలను నాటినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలోని లాన్‌లో మొక్కలతో ఏర్పాటు చేసిన 75 ఆకారాన్ని పరిశాలించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శబరీష్, ఏసీపీలు ప్రసన్నకుమార్, సి.ఐ. చిట్టిబాబు, ఆర్.ఐ.లు రవి, శ్రీనివాస్, సాంబశివరావు, శ్రీశైలం, తిరుపతి పాల్గొన్నారు.




# దళితులు ఆర్థికంగా ఎదగాలనేదే ప్రభుత్వ సంకల్పం

**- మణుగూరులో దళితబంధు పథకం**

**బట్టలషాపును ప్రారంభించిన**

**ప్రభుత్వవిప్ రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు10:*

అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రప్రభుత్వం దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని, దళితులు ఆర్థికంగా ఎదగాలనేదే టీఆర్ఎస్ప్రభుత్వ సంకల్పమని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం సంతోష్నగర్, రామానుజవరం గ్రామాలలో దళితబంధు పథకం ద్వారా మేకల రవి అనే లబ్ధిదారునికి మంజూరైన బట్టలషాపును, తడికమల్ల ప్రభుదాస్కు మంజూరైన సిమెంట్, ఐరన్ షాపులను ప్రారంభించి మాట్లాడారు. దళితుల ఆర్థిక



అభ్యున్నతికే దళితబంధు పథకమని, ఈ పథకానికి ఎంపికైన లబ్ధిదారులు ప్రతిపైసాను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధిని సాధించాలన్నారు. టీఆర్ఎస్తోనే దళితుల అభ్యున్నతి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ టీఆర్ఎస్పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, కార్యదర్శులు బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, సర్పంచ్ కొమరం జంపేశ్వరి, జావిద్పాషా, వేముల లక్ష్మయ్య, ముద్దంగుల కృష్ణ, రమ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీడమ్ రన్ను జయప్రదం చేయండి

*అశ్వాపురం,ఆగష్టు10,ప్రభాతవార్త.*

ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం 6.30గంటలకు గౌతమీనగర్ కాలనీ నుండి గోపాలపురం వరకు జాతీయ ఐక్యతను చాటే ఫ్రీడమ్ రన్ నిర్వహించనున్నట్లు తహశీల్దార్ వి సురేష్కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు,ప్రజలు,అధికారులు,చౌకదుకాణాల డీలర్లు, వార్డు సభ్యులు, పీఈటీలకు ఆహ్వానం పలికారు.వెంకటాపురం పంచాయితీలో ఉదయం 6గంటలకు వెంకటాపురం నుండి బండ్లవారిగుంపు వరకు ఫ్రీడమ్ రన్ నిర్వహించనున్నట్లు సర్పంచ్ మడకం సాధు తెలిపారు.మొండికుంటలో ఉదయం 9గంటలకు 2కె రన్ నిర్వహించనున్నట్లు సర్పంచ్ మర్రి మల్లారెడ్డి తెలిపారు.

## మృతుడి కుటుంబానికి సొసైటీ పాలకవర్గం ఆర్థికసాయం

*అశ్వాపురం,ఆగష్టు10,ప్రభాతవార్త.*



మల్లెలమడుగు గ్రామానికిచెందిన తోట ప్రశాంత్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.అతని మరణవార్త తెలుసుకున్న నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం పాలకవర్గం బుధవారం మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి,వారికి 6వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు.ఆర్థికసాయం అందజేసినవారిలో సంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్రెడ్డి,ఉపాధ్యక్షులు కమటం సురేష్,డైరెక్టర్లు కోడి వెంకన్న,లక్ష్మణస్వామి,సంఘం సీఈఓ కుంజా రామారావు వున్నారు.

## పచ్చదనం పెంపే ప్రభుత్వ లక్ష్యం

**స్వతంత్ర వజ్రోత్సవాలను విజయవంతం చేయండి**

**కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

రాష్ట్రంలో అడవుల శాతం పెంచేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో కేసీఆర్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక అన్నారు.బుధవారం భారత స్వతంత్ర వజ్రోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏడూళ్ల బయ్యారం రేంజర్ తేజస్విని ఆధ్వర్యంలో మండల పరిధిలోని మోతె అటవీ ప్రాంతంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,టీఆర్ఎస్ పార్టీ నాయకులు,అటవీ అధికారులుతో కలిసి పలు రకాల మొక్కలను నాటడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి సంరక్షించాలని ఆమె తెలిపారు.దేశంలోనే ఎన్నడూ లేని విధంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలో మహాత్మగాంధీ చరిత్ర,తెలంగాణలో స్వాతంత్ర సమర యేధులు త్యాగాలను స్మరిస్తూ భవిష్యత్ భావి తరాలకు తెలియజేయడం కోసం ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భారత స్వతంత్ర వజ్రోత్సవాలను గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావులు సోమయ్య,మండల టీఆర్ఎస్పార్టీ యువజన విభాగం అద్యక్షులు గుడ్ల రంజిత్కుమార్,సర్పంచులు కొమరం విశ్వనాధం,గుండ్ల సంతోష్ అటవీశాఖ అధికారలు తధితరలు పాల్గొన్నారు.



## రేగాట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థికసహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు10:*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రేగావిష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మణుగూరు పట్టణంలోని ఆదర్శనగర్కు చెందిన తగరంపూడి రమణ వైద్యఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

**- సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ**

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం మణుగూరు పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్కు చెందిన నల్లాడి అప్పారావుకు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.51వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ టీఆర్ఎస్పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, కార్యదర్శులు బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, వేముల లక్ష్మయ్య, ముద్దంగుల కృష్ణ, రమ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ రేగాను కలిసిన బ్రహ్మకుమారీస్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు10:*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును బ్రహ్మకుమారీస్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శ్రావణమాసంలోని పవిత్ర రాఖీపౌర్ణమిని పురస్కరించుకొని రాఖీకట్టి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ టీఆర్ఎస్పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, కార్యదర్శులు బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు పట్టణమంతా త్రివర్ణ శోభితం

**-వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా..**

**100 మీటర్ల జాతీయ జెండాతో భారీ ర్యాలీ**

*మణుగూరు రూరల్,ఆగష్టు 10 ప్రభాతవార్త:*



75వ భారత స్వాత ంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా భారత సేవా సమితి మణుగూరు వారి ఆధ్వర్యంలో 100 మీటర్ల జాతీయ జెండాతో ప్రదర్శన చేశారు. ఈ మహా తిరంగా జండాను మణుగూరు సిఐ ముత్యం రమేష్, ఎస్సై రాజ్కుమార్లు ప్రారంభించారు. ఈ ర్యాలీలో స్థానిక ఎక్స్లెంట్ స్కూల్ విద్యార్థులు,కృష్ణవేణి,చైతన్య పాఠశాలల విద్యార్థులతో పాటు పట్టణ ప్రజలు,యువత,పట్టణ ప్రముఖులు,స్వచ్ఛంధ సంస్థలు,నాయకులు,అధికారులు పాల్గొన్నారు. 100 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థుల సందడి,పండుగ వాతావరణంలో భారత్ మాతాకీ జై అంటూ నినాధాలతో ఈ ర్యాలీ అంబేడ్కర్ సెంటర్ నుంచి తెలంగాణ చౌరస్తా మీదుగా సురక్షా బస్ స్టాండ్ వరకు చేరుకుంది.మణుగూరు పట్టణమంతా త్రివర్ణ శోభితంగా దర్శనమిచ్చింది. ఈ భారీ ర్యాలీలో వివిద పార్టీ నాయకులు,స్థానిక ప్రజలు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కె "ఫ్రీడం రన్..

**-16న సామూహిక జాతీయ గీతాలాపన**

**-సిఐ.ముత్యం రమేష్**

*మణుగూరు రూరల్,ఆగష్టు 10 ప్రభాతవార్త:*



మణుగూరు పోలీసులు సిఐ.ముత ్యం రమేష్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 6 గంటలకు స్థానిక కిన్నెర కళ్యామండపం వద్ద నుండి 2కె రన్ ప్రారంభించడం జరుగుతుందని సిఐ.ముత్యం రమేష్ తెలిపారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారత జాతీయ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా 11వ తేది ఉదయం 6 గంటలకు నిర్వహించనున్న ఫ్రీడమ్ రన్లో అన్ని వర్గాల ప్రజలు,ఉద్యోగులు, యువత, ప్రజాప్రతినిధులు,డాక్టర్స్,లాయర్స్,లారీ అసోసియేషన్,ఆటో యూనియన్, స్వచ్ఛంధ సంస్థలు,విద్యాసంస్థలు పెద్ద సంఖ్యలో జాతీయభావం పెంపొందేలా పాల్గొన్నాలని సిఐ.ముత్యం రమేష్ కోరారు. అదేవిధంగా ఈ నెల 16న మణుగూరు అంబేద్కర్ సెంటర్లో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రజలందరూ పాల్గొని దేశభక్తి ,జాతీయ భావాన్ని చాటాలని ఆయన కోరారు.

# స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు పండుగలా జరగాలి : ఎమ్మెల్యే



__ఇల్లెందు, ప్రభాతవార్త :__ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలు ప్రతి ఒంట పండుగలా జరపాలని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పిలుపునిచ్చారు. ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో పట్టణ ప్రకృతి వనంలో 75 సంవత్సరం ఆకారంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు వజ్రోత్సవ వేడులలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకల్ని అందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డీఎస్పి రమణమూర్తి, సీఐ బానోత్ రాజు, మున్సిపల్ కమీషనర్ అంకుషావలి, తహసిల్దార్ కృష్ణవేణి, మున్సిపల్ ఏఈ శంకర్, కౌన్సిలర్లు సయ్యద్ ఆజాం, నాగలక్ష్మి, కడకంచి పద్మ, గిన్నారపు రజిత, మొగిలి లక్ష్మి, అంకెపాక నవీన్‌కుమార్, కుమ్మరి రవీందర్, తార నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నేటి 2కే రన్ విజయవంతం చేయండి : తహాశీల్దార్ కృష్ణవేణి



__ఇల్లందురూరల్,ప్రభాతవార్త:__ నేడు ఉదయ ం 6గంటలకు పట్టణంలోని గోవింద్ సెంటర్ నుంచి జగదాంబ సెంటర్ వరకు 2కే రన్ నిర్వహిస్తున్నట్లు తహశీల్థార్ కృష్ణవేణి, సీఐ రాజు, మున్సిపల్ కమీషనర్ సాల్మన్, మున్సిపల్ చైర్మన్‌లు దమ్మాలపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం తహశీల్థార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొని కార్యక్రమ విజయవంతంకై చెపట్టాల్సిన అంశాలను చర్చించారు. స్వాతంత్ర దినోత్సవ వ జ్రోత్స వేడుకల్లో భాగంగ నేడు నిర్వహించే 2కే రన్ కార్యక్రమాన్ని ప్రజలు, పార్టీలకు అతీతంగ నా య ౕ ం క ౕ ం ల ం , వి ద్యా స ం స్థ ల నిర్వహకులు, విద్యార్థులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, క్రిడాకారులు, అన్ని వర్గాల ప్రజలు ఈ రన్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానిఇకి అన్ని పార్టీల నాయకులను, విద్యాసంస్థల నిర్వహకులు, ఆటో యూనియన్ బాధ్యలు, వ్యాపార సంస్థల నిర్వహకులు, జిమ్ నిర్వహాలకులు, అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది, మీడియా ప్రతినిధుల నుంచి వారి అభిప్రాయాలను స్వీకరించారు. దాదాపుగా 500లకు పైగా మందితో ఈ 2కే రన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వచ్ఛంగ అన్ని వర్గాల ప్రజలు ఈ రన్ కార్యమ్రంలో పాల్గొని జాతీయ భావంతోపాటు దేశ సమాఖ్యతను చాటి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నుంచి బందం నాగయ్య, సీపీఎం నుంచి వజ్జా సురేష్, మోహన్‌రావు, కాంగ్రెస్ నుంచి జాఫర్, టీఆర్ఎస్ నుంచి పరుచూరి వెంకటేశ్వర్లు, ఆటో యునియన్ అధ్యక్షుడు సైదులు, ప్రయివేట్ విద్యాసంస్థల అధ య్క్షుడు వెంకటస్వామి, హెఛ ౕఎం టివిఆర్‌ఎంస్వామి తదితరలు పాల్గొన్నారు.

## విద్యార్థులు జాతీయతా భావాన్ని పెంచుకోవాలి

__ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:__ విద్యార్థులు తరగతి గదుల్లో పాఠ్యపుస్తకాల్లో ఉన్న అంశాలనే కాకుండా జాతీయతా భావాన్ని పెంపొందించుకోవాలని మాస్టర్‌మైండ్స్ ప్రిన్సిపాల్ సర్వేశ్వర్‌రావు, గాయత్రిపరివార్ యుగ్‌నిర్మాణ్ సభ్యులు సతీశ్ ఖండేల్‌వాల్ అన్నారు. ప్రతి విద్యార్థి స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనాలని ఘర్, ఘర్ మే తిరంగా జెండా అంటూ విద్యార్థులందరూ తమ ఇళ్లపై జెండాలు ఎగురవేయాలని తెలిపారు. ఎంతో మంది త్యాగధనుల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని నేటి బాలలే రేపటి పౌరులుగా దేశానికి సేవచేయాలని తెలిపారు. అదే విధంగా ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉండే విధంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల్లో ఆలోచనా శక్తి కలిగి ఉండాలని క్షణికావేశంలో ఇటీవల ఇల్లెందులో కొందరు విద్యార్థులు తమ ప్రాణాలను కోల్పోవడం బాధాకరమన్నారు. విద్యార్థులు చెడువ్యసనాలకు, అవసరంలేని విషయాలపై



ఆలోచించి ప్రాణాలను తృణప్రాయంగా తీసేసుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వన మహోత్సవాన్ని పరిశీలించిన జడ్పీ సీఈవో



__కామేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త:__ కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న వన మహోత్సవాన్ని జడ్పీ సీఈవో వింజం వెంకట అప్పారావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు, స్దానిక ప్రజా ప్రతినిధులు, ఈజీఎస్, పంచాయితీ సిబ్బందితో కలసి మొక్కలు నాటారు. అనంతరం సీఈవో మాట్లాడుతూ... వజ్రోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. పచ్చదనాన్ని మరింతగా పెంపొందించేందుకు, ఉచితంగా మొక్కల ద్వారా ప్రజలకు ఆక్సిజన్ అందించేందుకు వనమహోత్సవ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీవో జీవిఎస్, తాహాశీల్దార్ జి.కృష్ణ, ఏపీవో ఎ.శ్రీరాణి, సర్పంచ్ మూడ్ దుర్గాజ్యోతి, పంచాయితీ కార్యదర్శి భూక్యా వెంకటేష్, మాజీ సర్పంచ్ మూడు కృష్ణప్రసాద్ నాయక్, టెక్నికల్ అసిస్టెంట్ సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఆజాదీ కా అమృత మహోత్సవాలను జయప్రదం చేయండి



__కామేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త:__ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం కామేపల్లి మండలం రుక్కితండాలో సర్పంచ్ లకావత్ భీమా నాయక్, సెర్ప్ కమ్యూనిటీ కో ఆర్డినేటర్ కటికోల వీరభద్రం సారధ్యంలో జెండాలను పంపిణీ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ మన అఖండ భారతదేశం దాదాపు 200 సంవత్సరాల పాటు పరాయి పాలనలో మగ్గిపోవడం వలన దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిపోయిందని, మన జాతీయ నాయకులు గాంధీజీ, జవహర్గాల్ నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్ లాంటి దేశభక్తులు తమ ధన, మాన, ప్రాణాలను త్యాగం చేశారు అన్నారు. అలాంటి మహానుభావులు త్యాగం చేసిన ఫలితంగా మనమంతా స్వేచ్ఛగా జీవిస్తున్నామని మల్లిబాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పుల రాధమ్మ, బానోత్ ధాన్య, దళ్‌సింగ్, ఉబ్బని రాములు, చెన్నబోయిన కృష్ణ, కానబోయిన బిక్షం, లకావత్ రాములు, మేకల మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## రోళ్లపాడులో వజ్రోత్సవ వనమహోత్సవం



__టేకులపల్లి,ఆగస్టు10 ప్రభాతవార్త:__ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత స్వాతంత్ర 75వ వార్షికోత్సవ దినోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని రోళ్లపాడు ఆటవీప్రాంతంలో ఏర్పాటు చేసిన వజ్రోత్సవ వనమహోత్సవంను జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య మొక్కలను నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేశం కోసం పోరాటాలు చేసిన స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రను పిల్లలకు వివరించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసీఆర్ ఆదేశానుసారం గ్రామ గ్రామాన తప్పనిసరిగా 75వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో తహాశీల్ధార్ కే.వి శ్రీనివాసరావు, యంపీడీవో దుద్దుకురి బాలరాజు, ఏపీవో శ్రీనివాస్, ఫారెస్టు అధికారులు, స్తానిక ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహానికి టీఎన్ఎస్ఎఫ్ వినతి పత్రం



__ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:__ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచాలని, కాస్మోటిక్స్ ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు చాందావత్ రమేశ్ బాబు, మాటేలా రత్నాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులకు వసతి గృహాల్లో దొడ్డు బియ్యంతో పెడుతున్నారని దీంతో తినలేకపోతున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగునంగా మెస్ ఛార్జీలను పెంచాలని, నీటి సమస్యను పరిష్కరించాలని, యూనిఫామ్స్, దుప్పట్లను సైతం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సంక్షేమ వసతి గృహాల్లో నెలకొని ఉన్న సమస్యలపై స్పందించి పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామన్నారు.

## విద్యార్థులలో దేశభక్తిని పెంచేందుకు గాంధీ చిత్ర ప్రదర్శన



__ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:__ విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేందుకే విద్యార్థులకు గాంధీ చిత్రంను చూపిస్తున్నట్లు డీఈవో సోమశేఖర శర్మ అన్నారు. బుధవారం పట్టణంలోని 21, గర్ల్స్ హైస్కూల్, మెయిన్‌రోడ్ ఉన్నత పాఠశాలలకు చెందిన 320కి పైగా విద్యార్థులు గాంధీ చిత్రాన్ని సీతారామ టాకీస్‌లో చూపించారు. స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీ పాత్ర తదితర అంశాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఈ చిత్రం ఎంతగానో దోహదపడుతుందన్నారు. స్వాతంత్ర్యోమ ఘట్టాలు తదితర అంశాలతో విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించవచ్చని తెలిపారు. విద్యారులతో పాటు జట్పీఎస్ఎస్ 21 హెచ్ఎం శారద, స్వామీ, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలసి చిత్రాన్ని తిలకించారు. మంగళవారం గురుకుల, సంక్షేమ హాస్టల్ల విద్యార్థులకు ఈ చిత్రాన్ని చూపించగా గురు వారం ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు ఈ చిత్రాన్ని చూపించనున్నట్లు పేర్కొన్నారు.

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే మెచ్చా



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త:*
ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం మొక్కలు



నాటడం జరిగింది. అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో భాగంగా స్థానిక బాలికల ఉన్నత పాఠశాల, అటవీశాఖ కార్యాలయంలో మెచ్చా మొక్కలు నాటారు. అదే విధంగా స్థానిక లక్ష్మిశ్రీనివాస ధియేటర్‌లో విద్యార్థులతో కలిసి జాతిపిత మహాత్మగాంధీ జీవిత చరిత్రను వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, డిఎఫ్ఓ తిరుమలరావు, తహశీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపిడిఓ విద్యాధర్‌రావు, తెరాస మండల అధ్యక్షులు బండి పుల్లారావు, మోహన్‌రెడ్డి, మోహన్, సత్యవరపు సంపూర్ణ, సిఐ బాలకృష్ణ, ఎస్ఐ చల్లా అరుణ తదితరులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో సహాయం

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త:*



వాసవిక్లబ్ ఆధ్వర్యంలో కోవిడ్ బాదితురాలికి పలు రకాల సరుకులు అందజేసి సహాయం బుధవారం చేశారు. దొంతికుంట బజార్‌లోని ఓ మహిళ కరోనాతో బాధపడుతుండగా క్లబ్ ఆధ్వర్యంలో రూ. 2వేలతో నిత్యావసర సరుకులు, డ్రై ఫ్రూట్స్, శానిటైజర్‌లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శీమకుర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

## ఫ్రీడమ్ పార్క్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా



*దమ్మపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త:*
75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ సప్తావ వేడుకలలో భాగంగా దమ్మపేట గిరిజన గురుకుల పాఠశాలలో ఫ్రీడమ్ పార్క్‌ను బుధవారం అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. అదే విధంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటి మాట్లాడుతూ వజ్రోత్సవ వేడుకలలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, తహశీల్దార్ స్వామి, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంఇఓ కీసరి లక్ష్మి, ఎంపిఓ కృష్ణ, పశువైద్యాధికారి రమేష్‌బాబు, దొడ్డాకుల రాజేశ్వరావు, అబ్దుల్‌జిన్నా, సుభాని, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాలలను తనిఖీ చేసిన అధికారులు



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త:*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీనివాస్, రాష్ట్ర టిబి సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ మనోహర్‌లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేయడం జరిగింది. బుధవారం వినాయకపురం, గుమ్మడవల్లి, దమ్మపేట, పట్వారిగూడెం పిహెచ్‌సిలను, అశ్వారావుపేట సిహెచ్‌సిలను సందర్శించి ల్యాబ్ రిజిస్ట్రర్‌లను తనిఖీ చేశారు. చిన్న పిల్లలలో టిబి వ్యాధి నిర్ధారణ గురించి పిహెచ్‌సి వైద్యాధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ హరీష్, సూపర్‌వైజర్‌లు ప్రసాద్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో పోలీస్‌లకు సత్కారం

*అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పో లీస్‌లను సత్కరించడం జరిగింది. స్థానిక సిఐ బాలకృష్ణ, ఎస్ఐ చల్లా అరుణ, ఎస్ఐ కిషన్ రెడ్డిలను నాయకపోడు సంఘస్థులు కలిసి వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పోలీస్‌వారి సహకారం ఆదివాసీలకు అందించి గ్రామ గ్రామాలలో విద్య, చైతన్యం, చట్టాలపట్ల అవగాన కలిపంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కోలా లక్ష్మినారాయణ, నారం సీతారామసింగ్, గడ్డం సత్తిబాబు, సోమిని శివప్రసాద్, నాగార్జున, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఎంపిపి

*అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త:*



బచ్చువారిగూడెం గ్రామ పంచాయతీలో జరుగుతున్న 75వ స్వతంత్ర్య భారత వజ్రో త్సవ వేడుకలలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొన్నారు. బుధవారం పాల్గొన్న ఆయన పంచాయతీ ఆవరణలో 75వ అంకె ఆకారంలో ఆకర్షనీయంగా మొక్కలు ఏర్పాటు చేశారు. పరిశీలించిన ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వజ్రోత్సవాలు పండుగ వాతావరణంలో జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, తహశీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపిడిఓ విద్యాధర్‌రావు, ఎంపిఓ సీతారామరాజు, రేంజర్ రెహమాన్, సర్పంచ్ కుంజా గంగా భవాని, కార్యదర్శి రాంబాబు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు జయప్రదం చేయాలి

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త:*




స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురష్కరించుకొని ఈనెల 14వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరుగుతున్న నియోజకవర్గస్థాయి సాంస్కృతిక ప్రదర్శనలను జయప్రదం చేయాలని ఎంపిడిఓ విద్యాధర్‌రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్రోత్సవ ఉత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సమాచార, పౌర సంబంధాల శాఖల ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక ఫోరం కళాకారులచే ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పలు రకాల కార్యక్రమాలు ఉంటాయని కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.




## విదుల్లోకి చేరిన ఫీల్డ్ అసిస్టెంట్లు



*దమ్మపేట రూరల్ ,ఆగష్టు10 ప్రభాతవార్త :*
గత 20నెలలుగా జీతాలులేక, విధుల్లోకి ప్రభుత్వం తీసుకోక అనేక అవస్థలు ఎదుర్కొన్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లను ఎట్టకేలకు నేడు తిరిగి విధుల్లోకి తీసుకోవడంతో ఫీల్డ్అసిస్టెంట్లలో హర్షాతిరేకలు వ్యక్తం అవుతున్నాయి. బుధవారం జిల్లా కేంద్రం లోని డిఆర్‌డిఏ కార్యాలయంలో తమ జాయినింగ్ రిపోర్ట్‌ను అందించినట్లు మండల ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కు, పంచాయితీ రాజ్ శాఖామాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మండలంలో పంచాయితీల విభజనకు ముందున్న 18 పంచాయితీలలో ఉన్న 18 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు విధులకు హాజరయ్యారు. పట్టణంలో ప్రధాన కూడలివద్ద ఫీల్డ్ అసిస్టెంట్లు సంబురాలు జరుపుకొని మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. మళ్ళీ తిరిగి విధుల్లోకి తీసుకోవడంతో నిజంగా 75వ స్వాతంత్ర్య వజ్రాత్సోవాలను ఎన్నటికి మరిచిపోలేమని సంతోషం వ్యక్తం చేశారు.

## ఫ్రీడం రన్‌ను జయప్రదం చేయాలి

*దమ్మపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త:*




75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలలో భాగంగా నేడు మండల కేంద్రం దమ్మపేటలో జరిగే ఫ్రీడం రన్‌ను జయప్రదం చేయాలని ఎస్ఐ శ్రవణ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉత్సవాలలో భాగంగా నేటి ఉదయం 6.30కి దమ్మపేట ప్రధాన సెంటర్ నుండి మందలపల్లి వరకూ ఫ్రీడం రన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ రన్‌లో పౌరులు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ భావాన్ని చాటి చెప్పాలని కోరారు.

## గాంధీ సినిమా ప్రదర్శన



*దమ్మపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త:*
స్వతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకలలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గాంధీ మహాత్ముని సినిమా ప్రదర్శించడం జరిగింది. ఈక్రమంలో విద్యార్థులు భారత్ మాతాకి జై అని నినాదం చేస్తూ ర్యాలీగా స్థానిక ధియేటర్‌కు చేరుకొని సినిమా తిలకించారు. హాల్ కెపాసిటీ కన్నా విద్యార్థులు ఎక్కువ మంది రావడంతో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎస్ఎంసి చైర్మన్ పాకనాటి శ్రీనులు ప్రత్యేక చొరవతో కుర్చీలు తెప్పించి విద్యార్థులను కూర్చోబెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, ఎంఇఓ కీసరి లక్ష్మి, హెచ్ఎం మస్తాన్ అలీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పేటలో ఫ్రీడమ్ రన్

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త:*
భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా నేటి ఉదయం 6.30కి ఫ్రీడమ్ రన్ కార్యక్రమం నిర్వహించనున్నారు. అశ్వారావుపేట రింగ్‌రోడ్ సెంటర్ నుండి భద్రాచలం రోడ్‌లో గల వెంకటదుర్గ సినిమా హాల్ వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందని పలువురు పాల్గొనాలని కోరారు. ఇదిలా ఉండగా వజ్రోత్సవ వేడుకలను పురష్కరించుకొని స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు చూపరులను ఆకట్టుకుంటున్నాయి

# స్వాతంత్ర్య దినోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలి

*వైరా,ఆగస్ట్10,ప్రభాతవార్త:*

మనకు స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 14 రోజులపాటు చేపట్టిన స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వైరా ఏసిపి రెహమాన్ పిలుపునిచ్చారు. బుధవారం మాట్లాడుతూ 11వ తారీఖు ఉదయం 6గంటలకు 2కే రన్‌లో ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు విధిగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. 13, 14, 15 తేదీల్లో ఇంటింటా త్రివర్ణ పతాకం రెపరెపలాడాలని వేడుకల్లో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. 16వ తారీఖున 11 గంటలకు సామూహిక జాతీయ గీతాలాపన , 17, 18 తారీఖుల్లో రక్తదాన శిబిరాలు, ఫ్రీడం కప్పు, క్రీడాపోటీలు ఉంటాయని తెలిపారు. మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ మాట్లాడుతఊ మున్సిపాలిటీ పరిధజలో అన్ని కార్యక్రమాల్లో కౌన్సిలర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఎంపిపి పావని మాట్లాడుతఊ మండలంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. తహశీల్దార్ అరుణ మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవ





వజ్రోత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. లయన్స్‌క్లబ్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ క్లబ్ సభ్యులు వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేస్తామన్నారు. విద్యుత్‌శాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతిరోజు పిల్లలకు వాసవి థియేటర్‌లోగాంధిజి చిత్రాన్ని చూపిస్తున్నామని, 2కే రన్‌కు ప్రభుత్వ పాఠశాల పిల్లలు అందరూ పాల్గొని విజయవంతం చేస్తారని అన్నారు. కమీషనర్ వెంకటపతిరాజు మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి ఆర్‌పిల ద్వారా ఇంటింటికి త్రివర్ణ పతాకాలను అందజేస్తున్నామని, మున్సిపాల్ పరిధిలోని వార్డుల్లో కమిటీలు వేసి వజ్రోత్సవాలను కార్యక్రమాల్లో జయప్రదం చేసేందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు పనిచేస్తాయని తెలిపారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రభుత్వ శాఖల అధికారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని న్నారు. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సురేష్, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, స్వచ్ఛంద సేవా సంస్థ, వర్తక సంఘం ప్రతినిధులతో కమిటీలతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కర్నాటి నందిని, ఎస్సై శాఖమూరి వీరప్రసాద్, జి షేక్ లాల్‌మహ్మద్, కౌన్సిలర్‌లు చల్లగుండ్ల నాగేశ్వరరావు, మాదినేని సునీత, నూకల అన్నపూర్ణ, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు, ప్రతినిధులు, చింతోజు నాగేశ్వరరావు, లగడపాటి ప్రభాకర్, వుంద్రు శ్యామ్‌బాబు, తోటకూర శ్రీకాంత్, సర్పంచ్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆర్‌పిలు, ఎంపిటిసిలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## వాసవి థియేటర్‌లో గాంధి సినిమా ప్రదర్శన



*వైరా,ఆగస్ట్10,ప్రభాతవార్త:*

బ వాసవి థియేటర్‌లో గాంధి సినిమా ప్రదర్శన నిర్వహించారు. బుధవారం గరికపాడు, గన్నవరం, ఖానాపురం, దాచాపురం, విప్పలమడక, వైరా టిఎస్‌ఈఆర్‌ఎస్ గర్ల్స్ పిల్లలు 442 మంది సినిమా వీక్షించారు. ఈ ప్రదర్శనలో మూవీ నోడల్ ఆఫీసర్ గరికపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు, వైరా ఎంఈవో కె.వెంకటేశ్వర్లు, తహశీల్దార్ అరుణ, ఎంపిడివో వెంకటపతిరాజు, గన్నవరం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కె.సైదయ్య, సిఆర్‌పి ఏసుకృప, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వేడుకలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

*కామేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త:*

కామేపల్లి పంచాయితీ కార్యాలయంలో బుధవారం 75వ,స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా సర్పంచ్ అజ్మీరా రాందాస్ నాయక్, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీ రాజు నాయక్, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్‌ల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమం చేపట్టి ఇంటింటికి జాతీయ పతాకాల పంపిణీ ప్రారంభించారు. పెద్దలచ్చతండా అంగన్వాడీ కేంద్రంలో సీమంతం వేడుకలకు హాజరై ఆశీర్వదించారు. బస్ షెల్టర్‌లో అనారోగ్యంతో బాధపడుతూ దిక్కుతోచని స్దితిలో ఉన్న వృద్ధుని పీహెచ్‌సీలో చేర్చి అతనికి ఆశ్రమం నిమిత్తం అన్న ఫౌండేషన్ వారికి సమాచారం అందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అజ్మీరా అర్జున్, శీలపాక ఇందిరా,కన్నమాల రాంబాబు,రహీం,జి.రవి, పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో 75వ ఆకారంలో మొక్కలు

*కామేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త:*

స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా కామేపల్లి మండలం ముచ్చెర్ల గ్రామ పంచాయితీలో బుధవారం జాతీయ జెండాలను పంపిణీచేశారు.వన మహోత్సవంలో 75వ,ఆకారంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ,పంచాయితీ కార్యదర్శి బి రవికుమార్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రీడం పార్కులో 75 మొక్కలు నాటారు

*ముదిగొండ,ఆగస్టు10, ప్రభాతవార్త :*

మండలంలో 20గ్రామ పంచాయితీలలో 3390మొక్కలు నాటడం జరిగిందని, అనంతరం గ్రామ పంచాయితీలలో ఫ్రీడం పార్కు ఏర్పాఉట చేసి 75మొక్కలు నాటడం జరిగింది. కాలుష్య నివారణకు, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు పచ్చదనం మరీంతగా పెరిగే విధంగా వివిధ పద్దతిలో విస్తృతంగా మొక్కలు నాటామని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. పార్కును ఏర్పాటు చేయడంతో ప్రజలకు ఆహ్లాదమైన వాతావరణాన్ని, ప్రకృతి మానసిక వికాసానికి తోడ్పడటంతో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీపీ సామినేని హరిప్రసాద్,ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై తోట నాగరాజు, ఎపీవో సూర్యనారాయణ, ముదిగొండ సర్పంచ్ మందారపు లక్ష్మీవెంకన్న,పంచాయితీ కార్యదర్శి సంపత్, తదతరులు పాల్గొన్నారు.

## బిజేపికి మాదిగల చేతిలో ఓటమి తప్పదు

*పెనుబల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త*

వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకి మాదిగల చేతిలో ఓటమి తప్పదని ఎంఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు కొలికపోగు వెంకటేశ్వరరావు అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేస్తానని బిజేపి పార్టీ ఎన్నికల మేనిఫెస్టో పెట్టి, అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు అయినప్పటికీ ఎస్సీ వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేసినందుకు జులై 20 నుండి ఆగస్టు 9 వరకు రిలే నిరాహారదీక్షలు ప్రతి మండల కేంద్రంలో చేసినప్పటికీ బిజేపికి నిమ్మకు నీరెత్తినట్లుగా కూడా లేదని, పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టనందుకు నిరసనగా బుధవారం పెనుబల్లి మండల ఆఫీస్ ముందు నిరసన తెలియజేసి తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. వచ్చే ఎన్నికల్లో మాదిగల చేతిలో బిజేపికి ఓటమి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి నాయకులు జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, జుజ్జారపు పుల్లయ్య, బాలరాజు, కొత్తపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైరాలో 2కే రన్

*వైరా,ఆగస్ట్10,ప్రభాతవార్త:*

స్వాతంత్ర వజ్రోత్సవాలు సందర్భంగా వైరాలో ఉదయం 6 గంటలకు స్టేడియం నుండి 2కే రన్ చేపడుతున్నామని, విద్యార్థిని, విద్యార్థులు, లయన్స్‌క్లబ్ స్వచ్ఛంద సంస్థలు, వర్తక సంఘం, అధికారులు, ఉపాధ్యాయులు, కౌన్సిలర్లు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని మున్సిపాల్ కమీషనర్ వెంకటపతిరాజు తెలిపారు. 13వ తారీఖున వజ్రోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు విధిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. 13న ప్రతి ఇంటిపై 3 రోజులపాటు త్రివర్ణ పతాకం రెపరెపలాడాలని అన్నారు. 16న సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ప్రజలు, వ్యాపారస్థులు పాల్గొనాలని తెలిపారు.

## స్వతంత్ర వజ్రోత్సవాలు ఘనంగా జరుపుకోవాలి

*వైరా,ఆగస్ట్10,ప్రభాతవార్త:*

ప్రతిఒక్కరూ స్వతంత్ర భారత వజ్రోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని వైరా మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు కౌన్సిలర్ బత్తుల గీత అన్నారు. బుధవారం వార్డులో బత్తుల గీత జాతీయ జెండాలను ఇంటింటికి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ జెండా విషయంలో చాలా జాగ్రత్తగా పాటించాలని, ఎక్కడ ఎలాంటి పొరపాటు జరగకఉండా జాగ్రత్తగా ఉండి జెండా కట్టాలని ఆమె అన్నారు. 75 సంవత్సరాలు స్వతంత్ర వజ్రోత్సవాలు ప్రతిఒక్కరూ పండుగలా జరుపుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్ బాలాజి,బిల్ కలెక్టర్ నంద్రు నాగరాజు, ఆర్‌పి దుర్గా, నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డులో జెండాల పంపిణీ ప్రారంభం

*వైరా,ఆగస్ట్10,ప్రభాతవార్త:*

భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ (75వ స్వాతంత్ర్య)వేడుకలు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సిఎం కెసిఆర్ పిలుపు మేరకు వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాములునాయక్, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ ఆదేశాలతో వైరా మున్సిపాలిటీలోని పల్లిపాడు 16వ వార్డులో కౌన్సిలర్ చల్లగొండ్ల నాగేశ్వరరావు ఆధ్వరనయంలో మెప్మా వెంకటేశ్వరరావు, వార్డు ఆఫీసర్ మహ్మద్ అలి, గ్రామదీపిక ఆర్‌పి నాగమణి, మున్సిపాలిటీ బిల్ కలెక్టర్ నంజాల రంగా ఇంటింటికి జాతీయ జెండాను అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతిఒక్కరూ తమ ఇంటిపై ఆగస్టు 13వ తేది నుంచి 15వ తేది వరకు జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ భావాన్ని తెలపాలని కౌన్సిలర్ పిలుపునిచ్చారు.

## 2కె ఫ్రీడం రన్‌ను విజయవంతం చేయండి

*పెనుబల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త*

స్వతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహం కార్యక్రమంలో భాగంగా పెనుబల్లి మండలం వియం. బంజర్ రింగ్ సెంటర్‌లో నేడు ఉదయం గం. 8.00లకు జరిగే 2కె ఫ్రీడం రన్‌ను విజయవంతం చేయాలని పెనుబల్లి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మందడపు అశోక్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పెనుబల్లి మండల ప్రజలంతా 2కె ఫ్రీడం రన్‌లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే

*వైరా,ఆగస్ట్10,ప్రభాతవార్త:*



జింకలగూడెం నరగామంలో ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహిం చారు. తాటిపూడి గ్రామపం చాయతీ శివారు గ్రామమైన జింకలగూడెం గ్రామంలో అత్యంత నిరుపేదలు ఉన్న గ్రామంలో ప్రభుత్వ పధకాలు అందించడంలో లోపం జరుగుతుందని, ఒకే కుటుంబంలో ముగ్గురు నలుగురు కుటుంబాలు నివాసం ఉంటున్నారని, అయినా ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు వీరికి ఇవ్వాలని ఆలోచన చేయకపోవడం చాలా దురదృష్టకరమని, వెంటనే వికలాంగులకు నిరుపేదలకి గుర్తించి ఇవ్వాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, శాఖ కార్యదర్శి షేక్ బిలాలు, నాయకులు షేక్ ఖాసిం, లాల్‌బాషా, గౌసి, బేబి, కాశి, బీబ్లి తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

*వైరా,ఆగస్ట్10,ప్రభాతవార్త:*

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశం చాలా రోజులుగా కేంద్ర ప్రభుత్వం వదనద పెండింగ్‌లో ఉందని, కేంద ప్రభుత్వం నియమించిన జస్టిస్ ఉషామెహ్రా కమీషన్ రిపోర్ట్ ఎస్సీ వర్గీకరణ పార్లమెంటులో చట్టం చేయడం ద్వారా పరిష్కారం చేయాలని నివేదిక ఇచ్చిందని మహాజన సోషలిస్ట్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి బచ్చలకురి వెంకటేశ్వర్లు, జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ అన్నారు. ఈ వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడుతుందని ఆశతో మాదిగలు ఎదురుచూస్తున్నారని, ఈ కార్యక్రమంలో కోటా కోటి మాదిగ, కంచర్ల వెంకటేశ్వర్లు మాదిగ, కంపెల్లి వెంకన్న మాదిగ, కంచర్ల నాగేశ్వరరావు, కంచర్ల చందు మాదిగ, తేళ్ళూరి పుల్లారావు మాదిగ, మాగంటి బాబు మాదిగ, కరమంచి వెంకన్న మాదిగ పాల్గొన్నారు.

## ఖానాపురం పాఠశాలలో పుస్తకాలు పంపిణీ

*వైరారూరల్, ఆగస్ట్10,ప్రభాతవార్త:*



వైరా మండలం ఖానాపురం ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, పెన్నులు అందించారు. జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు మాట్లాడుతూ 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలందరూ ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, ఖానాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రామకృష్ణ, జెడ్పి కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, ఉపాధ్యాయులు షేక్ జరీనా, బి.రాము, బి.బిక్షరాం, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి త్రివర్ణ పతాకం పంపిణీ

తల్లాడ, ఆగష్టు 10, ప్రభాతవార్త



తల్లాడ మండలంలోని నూతనకల్లులో గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు బుధవారం త్రివర్ణపతాకాలను పంపిణీ చేసారు. స్వయంగా ఇంటింటికి వెళ్లి మూడు రంగుల జెండాలను అందించారు. రైతు వేదిక , పల్లె ప్రకృతి వనంలో స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల వజ్రోత్సవం సందర్బంగా మొక్కలు నాటారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని పౌరులు జాతీయజెండాను ప్రతి ఇంటిపై ఎగురవేసి 15వ తేదీ సాయంత్రం జెండాను అవనతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇజాజ్, వైరా మార్కెట్ డైరక్టర్ నాయుడు శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, కల్యాణపు వెంకటయ్య, హెచ్ఎం వడ్డె వెంకటేశ్వరరావు, విడిసి చైర్మన్ శెట్టిపల్లి చంద్రయ్య, సిసి చంద్రయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## షాలోమ్ నూతన చర్చిని ప్రారంభించిన సండ్ర



తల్లాడ, ఆగష్టు 10, ప్రభాతవార్త

కలకొడిమలో నూతనంగా నిర్మించిన షాలోమ్ ప్రార్ధనా మందిరాన్ని ఎంఎల్ఏ సండ్ర వెకంటవీరయ్య ప్రారంభించారు దైవ మందిరం నిర్మించటానికి సహకరించిన మస్కట్‌కు చెందిన పాస్టర్స్, పెద్దలు, వివిధ ప్రాంతాలకు చెందిన దాతలు, సహాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఒకపుడు రకరకాల భావజాలంతో కక్ష పూరిత వాతావరణం కలిగిన ఈ ప్రాంతంలో దైవభక్తి ప్రజ్వరిల్లి నూతన చర్చిలు నిర్మాణం చేపట్టం శుభసూచకమని సంఘస్తులకు, దాతలకు శుభాకాంక్షలు, కృత్ఞతలు తెలిపారు. ప్రభువైన ఏసుక్రీస్తు పవిత్ర బైబిల్ గ్రంధం ద్వారా చూపిన సన్మార్గంలో నడుస్తూ శాంతిస్తూపాన్ని ఈ నూతన చర్చి ద్వారా మరింత ప్రశాంత వాతావరణం నెలకొల్పడానికి కృషి చేయాలని అందరూ సహకరించాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్‌చైర్మన్ రాయల శేషగిరిరావు, జడ్పిటిసి ప్రమీల, తెరాస మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహనరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, రామారావు, తెరాస పట్టణ అధ్యక్షులు జివిఆర్, సొసైటీ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, సర్పంచ్ అయిలూరి లక్ష్మి, జొన్నలగడ్డ కిరణ్‌బాబు, ఆధురి, దాసూరావు, సొసైటీ డైరక్టర్ దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, తెరాస మండల యూత్ అధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, తెరాస సోషల్ మీడియా మండల అధ్యక్షులు దూపాటి నరేష్‌రాజు, యూత్ మండల ప్రధాన కార్యదర్శి కంపాటి శశికుమార్, మాజీ ఎంపిటిసి ఆదూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

తల్లాడ, ఆగష్టు 10, ప్రభాతవార్త



సాక్షాత్తు ముఖ్యమంత్రి అసెంబ్లీ వేదికగా విఆర్ఎల సమస్యలపై ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ విఆర్ఎల సంఘం ఆద్వర్యంలో చేస్తున్న నిరవదిక సమ్మె బుధవారం తల్లాడలో 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్బంగా సంఘ నాయకులు మాట్లాడుతూ 17 రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్నా ముఖ్యమంత్రి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు విఆర్ఎలకు ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా పే స్కేలును వెంటనే విడుదల చేయాలని , 55ఏళ్లు నిండిన విఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, వారికి పెన్షన్లు మంజూరి చేయాలని డిమాండ్ చేసారు విఆర్ఎలు ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ పాలనలో నిత్యం రెవిన్యూ సమస్యలు పరిష్కరిస్తున్నారని తక్షణమే ఆ సమస్యలను నెరవేర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విఆరెఏల జిల్లా ఉపాధ్యక్షులు మీర్జా జాన్‌సర్వీస్, పటాన్ అంజాద్, తాళ్లూరి రమాదేవి, మండల ఉపాధ్యక్షులు కోటా శ్రీనివాసరావు, ఎస్కె మస్తాన్, మోహినుద్దీన్, మదర్, లూర్దు, తలారి శ్రీను, గంధం నరసింహారావు, చంద్రకళ, నల్లగొండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి నాయకుల మద్దతు

గత 16రోజుల నుండి సమ్మె చేస్తున్న విఆర్ఎ లకు బిజెపి నాయకులు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం తక్షణమే సమస్యను పరిష్కరించాలని నంబూరి రామలింగేశ్వరరావు, ఆపద వెంకట రామారావు, బాలాజీ నాయక్, దాసరి కృష్ణారావులు డిమాండ్ చేసారు.

## "పొంగులేటి" ఇంటి ఆహ్వాన పత్రిక పంపిణి

కల్లూరు, ఆగష్టు 10, ప్రభాతవార్త



మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో బుధవారం జిల్లా టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె ఆహ్వాన పత్రికతో పాటు గోడ గడియారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మట్టా యువసేన నాయకులు, యూత్ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## బత్తులపలల్లి పాఠశాలలో వజ్రోత్సవ వేడుకలు

కల్లూరు, ఆగష్టు 10, ప్రభాతవార్త



స్వాతంత్ర్య భారత 75వ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని బత్తులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం గ్రామ సర్పంచ్ శీలం సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి అవులూరి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులచే 75 ఆకారంలో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాకాల రమేష్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, మధు, రాములు, లలిత, మురళీకృష్ణ, గ్రామపంచాయితీ గుమస్తా అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ షాప్‌ను సందర్శించిన ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు, ఆగష్టు 10, ప్రభాతవార్త



ఇటీవల విద్యుద్ఘాతానికి గురైన సౌమ్య మెడికల్ షాప్‌ను బుధవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సందర్శించి, యజమాని శేగిరెడ్డి బస్విరెడ్డిని పరామర్శించి ఘటన విషయాలు అడిగి తెలుసుకున్నారు. సుమారు కోటి రూపాయల మేరా ఆస్తి నష్టం వాటిల్లి ంట్లు ఎమ్మెల్యేకు వివరించారు. షాప్ యజమాని బస్విరెడ్డికి సండ్ర మనోధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, రై.స.స. ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, జట్పీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, కమ్లి, ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, నాయకలు బొప్పన రామారావు, మద్దినేని శ్రీనివాసరావు, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్ నందిగం ప్రసాద్, నాయకులు కాటేపల్లి రజనీకాంత్, నవీన్, మెడికల్స్ యజమాని వెలమర్తి నవీన్ కుమార్, పోట్రు కిరణ్, మోటమర్రి ప్రభాకర్‌రావు, చారుగుండ్ల సందీప్, ఎఎంసి డైరెక్టర్ కట్టా ఆర్లప్ప, బైర్త కాంతారావు, రవూఫ్, మందపాటి మాధవరెడ్డి, జొన్నలగడ్డ గోపాలస్వామి, కర్నాటి అప్పిరెడ్డి, అజ్మీరా జమలయ్య, వల్లభనేని శ్రీనివాసరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి పుల్లారావు, గ్రంధి ప్రసాద్, బొక్కా వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రమేష్, మురళి, బాణోత్ చందు, షేక్ జాని, పసుపులేటి శ్రీనివాసరావు, రామవరపు ప్రసాద్, మంచాల కృష్ణ, బొల్లెపోగు రామకృష్ణ పాల్గొన్నారు.

## వీఆర్‌ఏల సమ్మెకు సీపీఎం మద్ధతు

కల్లూరు, ఆగష్టు 10, ప్రభాతవార్త



గత 17వ రోజులుగా నిరవధిక సమ్మెకు దిగిన వీఆర్ఏల దీక్షా శిబిరాన్ని బుధవారం కల్లూరు మండల సిపిఎం మండల కార్యదర్శి తన్నీరు కృష్ణార్జునరావు సందర్శించి, మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం వీఆర్ఏలను తిరిగి విధుల్లోకి తీసుకొని, ప్రభుత్వ ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇచ్చే బెనిఫిట్స్ అన్ని వీళ్ళకు వర్తింపజేయాలని కోరారు.

## నారాయణపురంలో గోడగడియారాల పంపిణీ

తల్లాడ, ఆగష్టు 10, ప్రభాతవార్త

తల్లాడ పంచాయతీ శివారు నారాయణపురంలో సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి గృహంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె ఆహ్వాన పత్రికతో పాటు గోడ గడియారాన్ని పంపిణీ చేశారు. పెళ్లిపత్రికలు,గోడగడియారాలు పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో నాయకులు పొట్టేటి జనార్దన్‌రెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, దుండేటి వీరారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు,పొట్టేటి బ్రహ్మారెడ్డి, గణేశుల రవి, పగడాల అచ్చిరెడ్డి, గోవిందు శ్రీను, పాల్గొన్నారు.




## నూతన వధువుకు ఎమ్మెల్యే సండ్ర ఆశీస్సులు



పెనుబల్లి, ఆగష్టు 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామానికి చెందిన చిట్లూరి ఉదయ్‌భాస్కర్, కళ్యాణి దంపతుల జ్యేష్ఠ కుమార్తె ఆదర్శ శ్రీవిద్య వివాహ వేడుకకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై ఆశీస్సులందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ నాయకులు కొత్తగుండ్ల అప్పారావు, ఆచంటి శ్రీనివాసరావు, సిడిసి చైర్మన్ ముక్కర భూపాల్‌రెడ్డి, మండల టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాద్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కోట ప్రభాకర్‌రావు, మండల టీఆర్ఎస్ యువజన ప్రధాన కార్యదర్శి వంగా నిరంజన్‌గౌడ్, గోదా శ్రీనివాసరావు, చౌదారం గ్రామపంచాయితీ సర్పంచ్ పొట్లపల్లి శంకర్, మరకాల వెంకి పాల్గొన్నారు.

## అడవిమల్లేలలో వన మహోత్సవం



పెనుబల్లి, ఆగష్టు 10, ప్రభాతవార్త

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహ సంబరాలు వేడుకలో భాగంగా రెండో రోజు బుధవారం మండలంలోని అన్ని గ్రామపంచాయితీలలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అడవిమల్లేల గ్రామపంచాయితీలో జరిగిన వన మహోత్సవం కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ కె. నాగరాజు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్, సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, గ్రామ పెద్దలు, ఎంపిఓ, పంచాయితీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామంలో పరమశివుని విగ్రహావిష్కరణ



పెనుబల్లి, ఆగష్టు 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామంలోని వైకుంఠధామంలో కీ.శే. కళ్ళకుంట రామారావు జ్ఞాపకార్థం వారి భార్య ధనలక్ష్మి, కుమారుడు వెంకట శివ ప్రసాద్ దంపతులచే నిర్మించబడిన పరమశివుని విగ్రహాన్ని బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనగాల విజయలక్ష్మి, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, మండల ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు కనగాల సురేష్‌బాబు, మండల టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భుక్య ప్రసాద్, మండల టీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి వంగా నిరంజన్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోట ఫ్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి మనిషి అనంతరామయ్య





*నేలకొండపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త:*
నిరంతరం ప్రజలు, రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన మంచి మనిషి ముత్తినేని అనంతరామయ్య అని మాజీ మంత్రి, టిపిసిసి ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్ వెల్లడించారు. ఇటీవల విశ్రాంత ఉపాధ్యాయుడు, టిఆర్ఎస్ నాయకుడు, నాచేపల్లి గ్రామ రైతుబంధు సమన్వయ సమితి కన్వీనర్ ముత్తినేని అనంతరామయ్య అనారోగ్యంతో మృతి చెందారు. స్వర్గీయ ముత్తినేని అనంతరామయ్య దశదిన కార్యక్రమంలో భాగంగా బుధవారం నాచేపల్లి గ్రామం నందు ఆల్‌ఫెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు ఏటుకూరి రామారావు అధ్యక్షతన ముత్తినేని అనంతరామయ్య సంస్మరణసభ జరిగింది. ఈ సంస్మరణసభలో పలువురు ప్రముఖులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ముత్తినేని అనంతరామయ్య చిత్రపటం వద్ద మాజీ మంత్రి, టిపిసిసి ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, జెడ్పీవైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నాచేపల్లి గ్రామ సర్పంచ్ మందడి రాజేష్, నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు తుమ్మల యుగంధర్, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, గెల్లా జగన్‌మోహన్‌రావు, కడియాల శ్రీనివాసరావు, ఆల్‌ఫెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోపిచంద్, డివిజన్ ప్రధాన కార్యదర్శి చీట్ల భాస్కరరెడ్డి, సంఘం మండల నాయకులు వల్లంచెట్ల భాస్కరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో తుమ్మల ప్రత్యేక పూజలు





*నేలకొండపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త:*
నేలకొండపల్లి లోని రామాలయం నందు శ్రీసీతారామచంద్రస్వామి, శ్రీలక్ష్మణస్వామి, శ్రీఆంజనేయస్వామి విగ్రహాల పున్నప్రతిష్టాపన మహోత్సవంను పరస్కరించుకుని బుధవారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజలు చేసారు. ఆతర్వాత, రామాలయం కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం, గ్రామానికి చెందిన కొంగర నారాయణరావు మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. ఆతర్వాత నాచేపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన గ్రామ రైతు సమన్వయ సమితి కన్వీనర్ ముత్తినేని అనంతరామయ్య మృతిని పురస్కరించుకుని వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. మృతుడు అనంతరామయ్య చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు తుమ్మల యుగంధర్, సాధు రమేష్‌రెడ్డి, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, తలశిల రాధాకృష్ణ, కోనేరు కిశోర్, కడియాల శ్రీనివాసరావు, గెల్లా జగన్‌మోహన్‌రావు, కొమ్మూరి నరేష్, మంకెన వెంకటేశ్వరరావు, కడియాల నరేష్, రామాలయం కమిటి ప్రతినిధులు అక్కినేని నాగేశ్వరరావు, పాలడుగు పూర్ణచంద్రప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి : ఎంపీపీ శ్రీనివాస్





*కూసుమంచి ఆగస్టు 10 ప్రభాతవార్త*
మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా బుధవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మొక్కలు చేతబూని 75 అక్షరమాలతో కూర్చున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి జాతి సమైక్యత స్ఫూర్తిని చాటాలన్నారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు గాంధీజీ అని ఆయన గురించి విద్యార్థులకు తెలియజేప్పేందుకు గాంధీ చిత్రాన్ని సినిమా థియేటర్లలో ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. ఎస్ఎంసీ ఛైర్‌పర్సన్ ఎస్కేమైమునా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామసర్పంచ్ చెన్నామోహన్, ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి, సీఐ సతీష్, ఎస్.ఐ. యాస సందీప్, ఎంపీవో రాచందర్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేల విక్రమ్‌రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు డివిజన్ కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక







*తిరుమలాయపాలెం ప్రభాతవార్త*
మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో పాలేరు డివిజన్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ నూతన కమిటీ ఎన్నిక జరగగా 2022-25 సంవత్సర కాలానికి సంబంధించి నూతన కార్యవర్గ సభ్యులను బుధవారం పాలేరు డివిజన్‌లోని తిరుమలాయపాలెం, ఖమ్మంరూరల్, కూసుమంచ మండలాల మెడికల్ షాప్ యజమానులు పెద్దఎత్తున హాజరయ్యారు. అందరి సమక్షంలో ఏకగ్రీవంగా అధ్యక్షులుగా గుర్రం అనిల్‌కుమార్‌ను ఎన్నుకోగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. మెడికల్ షాపుల యజమానుల సమస్యలపై నిరంతరం పోరాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. సమస్యలు ఉంటే వెంటనే కమిటీకి తెలియజేయాలని అన్నారు. గ్రామాల్లో అనునిత్యం ప్రజలకు రాత్రి సమయాల్లో సైతం అందుబాటులో ఉంటూ ప్రజలకు ఔషధాలను అందిస్తున్నామన్నారు. నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా గూడ బాలకృష్ణ, చింతలపూడి వీరభద్రం, కార్యదర్శిగా దివ్వెల మల్లయ్య, కోశాధికారిగా నల్లమల్లు వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శులుగా యరమల పవన్, గుంతేటి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా చిర్రా నాగేశ్వరరావు, బుర్ర కృష్ణమూర్తి, బొబ్బ వెంకటరెడ్డి, గుర్రం రవి, పల్లి భాస్కర్‌రావు, అక్కినపల్లి వెంకటేశ్వర్లులను ఎన్నుకున్నారు.




## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




*నేలకొండపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త:*
ఎస్సీ వర్గీకరణ జరుపకుండా కేంద్ర బిజేపి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభించడంను నిరసిస్తూ ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బుధవారం నేలకొండపల్లి నందు నల్లజండాలు, దండోర జండాలు చేతబట్టి గ్రామంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పిఎస్సార్ సెంటర్ నుంచి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు వారు నిరసన ప్రదర్శన చేసారు. అనంతరం, నేలకొండపల్లి మండల తహసీల్దార్ దార ప్రసాదుకు వారు వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ పాలేరు నియోజకవర్గం కోకన్వీనర్ పగిడికత్తుల ఈదయ్య, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ వడ్లమూడి వెంకటేశ్వర్లు, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు రాయబారపు గురవయ్య, పొట్టపింజర నాగులు, పొట్టపింజర బాలస్వామి, శ్రీనివాసరావు, చెరుకుపల్లి రాజేష్, కుక్కల రవీందర్, మహేందర్, సురేష్, ఇస్సాక్, గుండెపోగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వెయ్యి మొక్కలు నాటారు



*నేలకొండపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త:*
75 ఏళ్ళ స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో దాదాపు వెయ్యి మొక్కలు నాటారు. అలాగే, నేలకొండపల్లి, చెరువుమాధారం, కొరట్లగూడెం, కోనాయిగూడెం, కొత్తకొత్తూరు గ్రామాలలో వనమహోత్సవంలో భాగంగా ప్రత్యేకంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, జెడ్పీవైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపిడివో కే.జమలారెడ్డి, ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, ఐకేపి ఏపిఎం అశోకరాణి, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, ఎంపిటిసి మెంబర్‌లు శీలం వెంకటలక్ష్మి, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవేందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్‌లు, మండల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ చిత్రాన్ని తిలకించిన కేజీవీబి విద్యార్థులు



*కూసుమంచి ఆగస్టు 10 ప్రభాతవార్త*
స్వతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా నేటితరం విద్యార్థులకు, స్వాతంత్ర్య సంగ్రామంలో ఎంతో మంది మహనీయులు బ్రిటీష్ వారి పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి స్వాతంత్ర్యం సాధించుకున్నామని, అటువంటి ఘట్టాలను నేటితరం విద్యార్థులకు తెలియజేసే విధంగా జాతిపిత మహాత్మాగాంధీ అహింసా మార్గంలో స్వాతంత్ర్య పోరాటం ఎలా నిర్వహించాడో బుధవారం కూసుమంచి కస్తూరిభా విద్యాలయం విద్యార్థులను ఖమ్మం తీసుకెళ్లి సుందర్‌మ్యాక్స్ థియేటర్‌లో విద్యార్థుల

## ఫ్రీడం రన్‌లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలి

### - వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్

*కొత్తగూడెం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని పోస్టాఫీస్ సెంటర్ నుంచి గురువారం జరగనున్న ఫ్రీడం రన్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. 11వ తేదీన ఫ్రీడం రన్ నిర్వహన, ఇంటింటికీ జాతీయ పతాకాలు పంపిణీ, విద్యార్థులు గాంధీ సినిమా వీక్షణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయతీ, మండల, మున్సిపల్, జిల్లా స్థాయిలో పెద్ద సంఖ్యలో ప్రజలు భాగస్వాములు కావాలని, జాతీయ పతాకాలు పంపిణీలో జాగ్రతలు పాటించాలని, నివేదిక ఇవ్వాలని చెప్పారు. జాతీయ పతాకంతో పాటు కర్రలు కూడా ఇవ్వాలని, గాంధీ సినిమా వీక్షణ తదుపరి విద్యార్థుల నుంచి స్పందన లిఖిత పూర్వకంగా తీసుకొని నివేదిక ఇవ్వాలన్నారు. డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో రమాకాంత్, డీఈవో సోమశేఖరశర్మ, ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ సులోచనారాణి, డీఎంహెచ్‌వో దయానందస్వామి, రోడ్లు భవనాల శాఖ ఈఈ భీమ్లా, సీపీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు ఏరియా త్రివర్ణశోభితం కావాలి

### - వజ్రోత్సవాలను వైభవంగా నిర్వహించాలి
### - మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు10:*



భారతస్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఇంటింటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని, ప్రతి ఒక్కరూ ఇళ్లపై జెండాలు ఎగరవేసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏరియా జీఎం జక్కం రమేష్ అన్నారు. ఆయన బుధవారం స్థానిక జీఎం కార్యాలయం ఆవరణంలో మినిస్ట్రీయల్ స్టాఫ్, ఆయా విభాగాల అధికారులు, యూనియన్ల ప్రతినిధులకు, ఇతర సిబ్బంది, ఉద్యోగులకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జాతీయ జెండా ఎగురవేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమనిబంధనలపై ప్రతిఒక్కరికీ ఆయా గనులు, డిపార్టుమెంట్లలో అవగాహన కల్పించాలన్నారు. మణుగూరు ఏరియాలో సింగరేణీయులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు కూడా జాతీయజెండాలను అందజేయడం జరుగుతుందన్నారు. క్రమపద్ధతిలో ప్రతిఒక్కరు జాతీయజెండాను ఆవిష్కరించి మన ఐక్యంత దేశభక్తిని చాటాలన్నారు. ఈ నెల 12న పీవీకాలనీ సింగరేణి ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని, అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేయాలన్నారు. ఎస్వోటూ జీఎం డి.లలిత్ కుమార్, డీజీఎం(ఈఅండ్ఎం) ఫిజిరాల్డ్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏఎస్‌వో వెంకటరమణ, డీజీఎం(ఐఈడీ) వెంకట్రావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(పర్చేజ్) శ్రీనివాసమూర్తి, టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ వి.ప్రభాకర్‌రావు, అబ్దుల్ రవూఫ్, కోట శ్రీనివాసరావు, సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్, పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, రాంబాబు పాల్గొన్నారు.

# వజ్రోత్సవ వనమహోత్సవం

### - 11న ఫ్రీడమ్ 2కేరన్‌ను విజయవంతం చేయాలి
### - ప్రతిఒక్కరు ఇంటిపై జాతీయజెండా ఎగురవేయాలి
### - మణుగూరు మండలంలో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో ప్రభుత్వవిప్ రేగా కాంతారావు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు10:*



మణుగూరు మండలంలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం వజ్రోత్సవ వనమహోత్సవంలో భాగంగా గ్రామగ్రామాన మొక్కలు నాటడం, ఫ్రీడమ్ పార్కుల ఏర్పాటు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం మణుగూరు మున్సిపాలిటీలోని శాంతినగర్‌లో మొక్కలు నాటి ఇంటింటికీ జాతీయపతాకాలను అందజేశారు. అదేవిధంగా మణుగూరు పట్టణంలోని శ్రీసత్యభాస్కర, శ్రీసీతారామ సినిమాహాళ్లలో గాంధీ చిత్రాన్ని వీక్షించిన విద్యార్థులను కలిసి జెండాలను అందజేసి మిఠాయిలు పంపిణీ చేశారు. మండలంలోని రథంగుట్ట వద్ద ఫారెస్ట్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు పూర్తైన శుభసందర్భంలో వజ్రోత్సవ వేడుకలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ వజ్రోత్సవ వేడుకల్లో ప్రతిఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. వేడుకల్లో భాగంగా ఈ నెల 8నుంచి 22వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే వజ్రోత్సవ వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ నెల 11న ఫ్రీడమ్ 2కేరన్ నిర్వహించడం జరుగుతుందని, అన్నిశాఖల అధికారులతో పాటు ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత, ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను అడుగడుగునా దేశభక్తి భావన, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి ప్రజలందరిలో మేల్కొలిపే విధంగా అంగరంగవైభవంగా వజ్రోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 15న జాతీయజెండాలను ఇంటిపై ఎగురవేయాలని ప్రతిఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీఎఫ్ భీమానాయక్, డీఎఫ్‌వో లక్ష్మణ్‌రంజిత్‌నాయక్, ఎఫ్‌డీవో మంజుల, ఎఫ్ఆర్వోలు ద్వాలియా, తేజశ్విని, ఎంపీడీవో వీరబాబు, మున్సిపల్ కమిషనర్ మాధవి, ఎంపీవో వెంకటేశ్వరరావు, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, సర్పంచ్‌లు బచ్చల భారతి, కొమరం జంపేశ్వరి, మండల, పట్టణ టీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, కార్యదర్శులు బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, జావిద్‌పాషా, వేముల లక్ష్మయ్య, ముద్దంగుల కృష్ణ, పాకాల రమాదేవి, తుంగల చంద్రకళ, డి.రమ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



# వజ్రోత్సవ శోభ

